నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 22 నవంబరు 2024 పేజీలు 8

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదు



- వైద్యవిద్య సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చింది జగనే
- విధ్వంసాన్ని సృష్టించి, పేదల కలల్ని ఛిద్రం
- రెండో సంవత్సరం వైద్య విద్యార్థులకు గదుల్లేక షెడ్డుల్లో పాఠాలు
- ప్రభుత్వ వైద్య కళాశాలపై మండలిలో సభ్యుల ప్రశ్నలకు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరణ

8 లో...

# టిడిపి ముసుగులో వైసిపి కోవర్టులు

- యర్రగొండపాలెంలో టిడిపిని విఛ్చిన్నం చేసేందుకు కుట్రలు
- ఎరిక్షన్‌బాబు కష్టాన్ని, శ్రమపై ఆరోపణలతో నీరుగార్చే యత్నం
- వైకాపా కంచుకోట వై.పాలెంలో టిడిపిని బలోపేతం చేసిన ఎరిక్షన్‌బాబు
- వైకాపా భారీ మెజార్టీని నాలుగు వేలలోపు పరిమితం చేయడంలో విజయవంతం
- వై.పాలెంలో వైకాపాకు రానున్న చీకటి రోజుల ఫలితంగానే ఫిర్యాదుల కుట్ర
- అండగా నిలిచిన స్థానిక టిడిపి క్యాడర్

**నిందలు వేసేందుకు కొందరు ఒక్కటయ్యారు.. తొలి నుంచి వైకాపాకు పట్టున్న ప్రాంతంలో టిడిపి తన పాగా వేసుకుంటుంది.. దానిని విఛ్చిన్నం చేసేందుకు వైకాపా వర్గీయులతో టిడిపి ముసుగులో కొందరు చేసిన కుట్రలు టిడిపి క్యాడర్ స్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి.. వైకాపాకు కంచుకోటగా ఉన్న ఆ నియోజకవర్గంలో వైకాపా మెజార్టీని 5 వేలలోపే పరిమితం చేసిన ఆ తెలుగుదేశం పార్టీ నాయకుని చుట్టూ అనేక పన్నాగాలు పన్నుతూ టిడిపి వర్గీయులను అయోమయంలో పడేసేలా కుయుక్తులు ముమ్మరంగా జరుగుతున్నాయి.**



సూర్యప్రతినిధి, ఒంగోలు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైకాపాకు పట్టున్న ప్రాంతం పశ్చిమ ప్రకాశం. అందులోను యర్రగొండపాలెం నియోజక వర్గంలో గత మూడు దఫాలుగా వైకాపా తన హవాను కొనసాగిస్తుంది. వైకాపా గాలికి అడ్డుకట్ట వేసేందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం టిడిపి ఇన్‌చార్జ్‌గా ఎరిక్షన్



బాబుకు ఆ నియోజకవర్గ బాధ్యతలు అప్పగించింది. 2019 నుంచి ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెంలో టిడిపి వైభవం కోసం చేయని కృషి లేదు. వెన్నుపోట్లు,

మిగతా 8లో



### పోతురాజుకాలువను
## బాగు చేయండి

- రీటెండర్ పిలిచి, ఆధునీకరణ పనులు చేపట్టాలి
- వర్షం పడితే ఒంగోలు ప్రజలకు అనేక ఇబ్బందులు
- కాలువ ఆధునీకరణను విస్మరించిన వైసిపి ప్రభుత్వం
- అసెంబ్లీలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరవాసులకు ఇబ్బందిగా మారిన పోతురాజుకాలువ ఆధునీకరణ పనులకు రీ టెండర్ పిలిచి పనులు వేగవంతంగా చేపట్టాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో పోతురాజు కాలువ అంశాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. గత టిడిపి ప్రభుత్వం 2014 నుంచి 19 పాలన కాలంలో పోతురాజుకాలువ ఆధునీకరణ పనులు నిమిత్తం ప్రభుత్వం నుండి రూ.89 కోట్లు మంజూరు చేయించాను. టెండర్లు పిలిచి పనులు చేపట్టారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వంరీ టెండర్‌లు పిలిచారు. అప్పటి రూ 89 కోట్ల నిధులను రూ.62 కోట్లకు కుదించి ముగ్గురు కాంట్రాక్టర్లను మార్చారు. వర్షం పడితే పోతురాజుకాలువ పరిసర ప్రాంత కాలనీలు నీటి మునుగుతాయి. వర్షం నీటితో కాలువ పొంగిపొర్లుతోంది. దీంతో ఆ ప్రాంతాలన్నీ జలమయంగా మారి నగరవాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఈ క్రమంలో ఒంగోలు ప్రజలకు ఇబ్బందిగా మారిన పోతురాజు కాలువ ఆధునీకరణకు మరల రీ టెండర్ పిలిచి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే దామచర్ల సభతో సంబంధిత మంత్రిని కోరారు.

# మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

**పభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకల్లో ఎంపి మాగుంట, కలెక్టర్ అన్సారియా, నూకసాని**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసు లురెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమంతో పాటు వారి ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రపంచ మత్స్య దినోత్సవం 2024 సందర్భంగా మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలోని కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయుటకు రూ.392.45 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు వలన ఈ ప్రాంత మత్స్యకార గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. చేపల ఉత్పత్తిలో మొత్తం దేశంలోనే 29.1 శాతం వాటాతో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, రాష్ట్రంలో ప్రకాశం జిల్లా ముందు ఉందన్నారు. ఇతర రాష్ట్రాలకు మత్స్యకారుల వలసలను నివారించేందుకు అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఒంగోలు నగరంలో మత్స్యకార భవనం నకు గతంలో 25 లక్షల రూపాయలు ఎంపి గ్రాంటు కింద ఇవ్వడం జరిగిందని, భవన నిర్మాణం చేపట్టనందున ఆ నిధులు అట్లే వున్నాయని, భవన నిర్మాణం చేపట్టితే ఆ నిధులను రెన్యువల్ చేసి





ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్యకారులందరికీ శుభాకాంక్షలు తెలుపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మత్స్యకార కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మత్స్యకారులకు సూచించారు. రాష్ట్ర పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ ప్రపంచ జనాభాకు మత్స్య ఆహారాన్ని అందిస్తున్న మత్స్యకారుల అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, మత్స్యకార సంఘాల ప్రతినిధులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## నేడు శ్రీమల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో లక్ష బిల్వార్చన



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు వేంచేసియున్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం దేవ స్థాన ఆలయ ట్రస్టీ కొడాలి శంకరరావు ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన మహో త్సవం నిర్వహించబడుతుందని దేవస్థాన ధర్మకర్తల మండలి తెలియజేసింది.ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ ఉదయం మేళ తాళాలతో తమ ఇంటి వద్ద నుండి మారేడు దళములతో గ్రామోత్సవం నిర్వహించబడుతుందన్నారు. అనంతరం దేవాలయంలో జరిగే లక్ష బిల్వార్చనలో రాచాబత్తుని ఓం ప్రకాష్-నాగ జ్యోతి,రాచాబత్తుని శివ నాగరాజు-మాలతి, రాచాబ త్తుని రుద్ర పశుపతిరావు- కనకదుర్గ,రాచాబత్తుని ధనప్ర సాద్-దివ్య,రాచాబత్తుని చిరంజీవి-లీలా భవాని, రాచా బత్తుని షణ్ముఖ శంకర్-సుప్రియ వెంకటనాగ లక్ష్మి దంప తులు పాల్గొని పూజలు నిర్వహిస్తారని శంకరరావు తెలిపారు.

## ఎన్ఆర్‌జిఎస్ కింద వచ్చే సంవత్సరానికి పనులు గుర్తించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: వచ్చే 2025, 26 సంవత్సరాలకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులను గుర్తించి రికార్డులు తయారు చేయాలని ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వారితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రేపు శుక్రవారం మండలంలోని ప్రతి పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ గ్రామసభలు నిర్వహించి వంద రోజులు పనికి జాబ్ కార్డు లేని వారికి , మరియు జాబ్ కార్డులలో చేర్పులు మార్పులు కింద ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించాలని ఆమె తెలిపారు. మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ ఆయా పంచాయితీ కార్యాలయాలలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయచంద్ర, టి ఏ జాఫర్, మండలంలోని ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో వైద్యాధికారులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: శ్రీ సత్య సాయి బాబా జన్మదినోత్సవం సందర్భంగా ఉలవపాడులోని డాక్టర్ శేషారెడ్డి కాంప్లెక్స్,సరయుస్ హాస్పిటల్ నందు డాక్టర్ యు రాజేష్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రాజేష్ గురువారం తెలిపారు.ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు,మందులపై ప్రత్యేక రాయితీ కలదు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పెద్దినేని అనుదీప్ ఎముకలు,కీళ్లు,వెన్నెముక శస్త్ర వైద్య నిపుణు లు,డాక్టర్ యు రాజేష్ షుగర్, బీపీ,థైరాయిడ్, నెమ్ము, గుండె సంబంధిత వ్యాధుల వైద్య నిపుణులు,డాక్టర్ జె సుస్మిత కాన్పులు,గర్భకోశ వైద్య నిపుణులు పాల్గొంటారు.

## చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చేనేత కార్మికుల ఆత్మహ త్యలను వెంటనే నివారించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ గురువారం డిమాండ్ చేశారు.భట్టిప్రోలు ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సత్య సాయి జిల్లా పరిగి మండలం పెద రెడ్డిపాలెం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు ఆదినారాయణ అప్పుల భారం అధికమవడంతో ఆత్మహత్య చేసుకోవటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం జేశారు.కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికుల సంక్షేమానికి వెంటనే కృషి చేయాలని అలాగే చేనేతపై వేసిన జీఎస్టీని వెంటనే రద్దు చేయాలన్నారు.

# శాసనమండలికి వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాకపోవడం ఏమిటి?



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ప్రజల తరపున సభలో తమ వాణి వినిపిస్తారని అసెంబ్లీకి పంపిస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు అసెంబ్లీకి రాకుండా ఉండటం సముచితము కాదని ఈ విధానాన్ని ప్రజలు అంగీకరించబోరని తెలుగుదేశం పార్టీ నేత గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెం రాజుఅన్నారు.గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ కడచిన ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చక ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసే తీర్పునిచ్చారని వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి మాత్రం ప్రజలు తీర్పును గౌరవించకుండా అసెంబ్లీ సమావేశాలకు రాకుండా మొఖం చాటేస్తున్నా రన్నారు.ప్రజల తరపున ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తి వాటి పరిష్కారం కోసం పాటుపడాలి తప్ప బేషజాలకు పోయి అసెంబ్లీ సమావే శాలకు రాకపోవడం సముచితం కాదన్నారు. శాసనసభ లో మెజార్టీ లేదని రాని శాసనస భ్యు లు మరి శాసనమండలి లో వైసిపి సభ్యులు హాజరవ్వటం ఏమి టని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు నేతృత్వంలో యువనేత లోకేష్ బాబు రాష్ట్రంలో యువత ఉపాధి అవకాశాలు మెరుగుప రిచేం దుకు చెపడుతున్న చర్యలు ఎంతో అభినందనీ యమ న్నా రు. దాదాపు 20 లక్షల మంది యువ తకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ధ్యేయం గా లోకేష్ బాబు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు, ప్రాజెక్టులు తీసుకువస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

# సాగునీటి కాలువలను ఆధునికరించండి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 మధ్యకాలంలో అధికారంలో ఉన్న సమయంలో సాగునీటి కాలువలను ఆధునికరించడం జరిగిందని,వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదనితెలుగుదేశం పార్టీ నాయకులు, వేమూరు నియోజకవర్గ తెలుగు రైతు మాజీ అధ్యక్షులు గోపాళం సుబ్బారావు అన్నారు.వేమూరు మండలం చావలి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గ పరిధిలో బాగానే భూములకు సాగు నీరు అందక రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.కొల్లిపర నుండి దావులూరు,చక్రాయపాలెం, చదలవాడ గ్రామాల మీదుగా వచ్చే కాలువకు 100 క్యూసెక్కులు నీరు కూడా రావటం లేదని, అంతకుమించి వదిలితే బలహీనంగా ఉన్న కాల్వ కట్టలకు గండీలు పడే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు.ఆ కాలువకు దిగువనున్న పెరవలి,చావలి, శివంగుల పాలెం, కనగాల,బలిజేపల్లి పెనుమర్రు అబ్బనగూడపల్లి రెండు కిలోమీటర్ల వరకు సాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఆయిల్ ఇంజన్లతో వ్యవసాయం సాగు చేయవలసి వస్తుందని సుబ్బారావు ఆవేదన వ్యక్తపరిచారు.ఆరుగాలం పండించిన పంట కు చివర దశలో నీరు లేకపోవడంతో లేత పైర్లు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రబి లో సాగు చేసే జొన్న,మొక్కజొన్న తదితర పైరు లకు ఆరుతడిగా నీరు పెట్టవలసిన అవసరం ఉంటుందన్నారు.

## బిఇసిలో ప్రత్యేక పరిశోధనా సంచిక గణిత దర్పణం ఆవిష్కరణ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో గణిత శాస్త్రవేత్తల జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ స్థాయిలో గణిత శాస్త్ర పరిశోధనా రంగంలో అనుపమాన ఖ్యాతిని సముపార్జించిన డా.కొమరవోలు చంద్రశేఖరన్, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణిత శాస్త్ర విభాగాధ్యక్షులుగా ముప్పైయి సంవత్సరాలకు పైగా ఎనలేని సేవలు అందించినటువంటి డాక్టర్ నాగళ్ళ ప్రభాకరరావు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల గణితశాస్త్ర విభాగం వారు గణిత దర్పణం అనే ఒక ప్రత్యేక పరిశోధనాసంచిక ను ఆవిష్కరించారు.జ్యోతి ప్రజ్వలనంతో శుభారంభమైన ఈ కార్యక్రమంలో డా.కొమరవోలు చంద్రశేఖరన్ సంక్షిప్త జీవిత చరిత్ర ను కె. సునీత, డా.నాగళ్ళ ప్రభాకర్ రావు సంక్షిప్త జీవిత చరిత్రను అయ్.రాజేశ్వరి గణితశాస్త్ర విభాగం సాధించిన విజయాలని యస్. వి. వాసవి తెలియజేశారు. ఈ సంచిక ఆవిష్కరణ లో పాల్గొన్న బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ బాపట్ల నేల ఎంతో విశిష్టమైనదని ఎందరో విజ్ఞాన శాస్త్రవేత్తలకు తెలుపుతూ, సాంకేతిక విద్యార్థులు అకుంటిత దీక్షతో విద్య ను అభ్యసిస్తూ, ఉన్నత శిఖరాలను చేరాలని అన్నారు. అనంతరం బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కమిటీ సభ్యులు, విభాగాధిపతులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని గణిత శాస్త్ర సీనియర్ అధ్యాపకులు కరుణాకర్ నిర్వహించారు.డాక్టర్ తన్నీరు శ్రీనివాసరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

# ఆస్తి కోసం మామను హతమార్చిన అల్లుడు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఆస్తికోసం మామను హతమార్చిన అల్లుడు గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కళిపాలెం పంచాయితీ కోనపాలెం గ్రామంలో అదేగ్రామానికి చెందిన అడుసుమల్లి కుటుంబరావు 50 ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు గత కొన్ని సంవత్సరాలనుండి భార్యాభర్తలు దూరంగా ఉంటూ భార్య వేరే ప్రాంతంలో నివసిస్తుంది అయితే కుటుంబరావు దగ్గర ఇదరర ఆడ పిల్లలు ఉండి జీవనం సాధించారు. కుటుంబరావు ఆ ఇద్దరు ఆడపిల్లలకి పెండ్లి చేసి పంపించాడు. ఈ క్రమంలో ఆయనకు చిన్న ఇల్లు కొద్దిపాటి పొలము ఉండేదని ఆ రెండిటిని అమ్మకానికి పెట్టిన కుటుంబరావుకి తన పెద్ద అల్లుడు అయినా రేపల్లె మండలం గాజువారిపాలెం కు చెందిన రేపల్లె బాలకృష్ణ అను అతను నెలకి 4000 వేల రూపాయలు ప్రతినెలా ఇస్తాము వాటితో జీవనం సాగిస్తూ ఉండు అని నమ్మబలికి బుధవారం రాత్రి కొనపాలెం వచ్చిన తన పెద్ద అల్లుడు బాలకృష్ణ మామ కుటుంబరావుకి బాగా మద్యం తాగించి కుటుంబరావునిహతమార్చాడు. ఈ సందర్భంలో మనసటి రోజు గురువారం మృతుడు కుటుంబరావు తమ్ముడు సాంబశివరావు వచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గ్రమస్తులు తెలిపారు. సాంబశివరావు ఇచ్చిన ఫిర్యాదున్నరకు రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు మృతికి కారణాలు తెలుసుకొని కేసు నమోదు చేసి మృతి దేహాన్ని పోస్ట్మార్టన్ నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ముగిసిన ధర్మరక్ష దినోత్సవాలు



రేపల్లే , మేజర్‌న్యూస్: సమరసత సేవా ఫౌండేషన్ గత పది రోజులుగా నిర్వహిస్తున్న ధర్మరక్ష దినోత్సవాలు గురువారంతో ముగిశాయి. రేపల్లె ఒకటో వార్డు ఎస్టి కాలనీ, శ్రీసీతా రామాలయంలో ధర్మరక్షా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకరరావు మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం జీవితాంతం కృషిచేసి 84 సంవత్సరాల వయసులో మతఛాందస్తవాదుల కాల్పులతో మరణించిన లక్ష్మణానంద సరస్వతి స్వామి సంస్మరణ దినాన్ని ధర్మరక్ష దినోత్సవం గా జరుపుకోవటం జరుగుతుందని, అదేవిధంగా మన ధర్మం రక్షణ కోసం ముమ్మిడివరం పెద్ద బాలయోగి, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, పాకలపాటి గురువు, మలయాళ స్వామి తదితరులు పాల్గొన్నారు . ఈకార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ సంస్కృతి ప్రముఖ్ అగ్నిహోత్రం శేషాచార్యులు, దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ, పరియోజనా ప్రముఖ్ పడమట వెంకటేశ్వరరావు, రేపల్లె మండలం కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, మహిళా కన్వీనర్ డొక్కు మాధవి, నంబూరి వేణు, రమాదేవి పాల్గొన్నారు.

## ఎస్టీల కోసం నేడు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్



బాపట్ల మేజర్‌న్యూస్: ఎస్టీల సమస్యల పరిష్కారం కొరకు ఎస్టీల ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మురళి గురువారం ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. ఉదయం కలెక్టరేట్ లోనే గ్రీవెన్స్ సెల్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ ను జిల్లాలోని ఎస్టీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉద్యోగం ఒకరిది-నిర్వహణ చేసేది మరొకరు

నగరం, మేజర్‌న్యూస్: నగరం మండల పరిధిలోని కారంకి వారి పాలెం, వెనిగళ్ళ వారిపాలెం, కొలగానివారిపాలెం, గ్రామ పంచాయితీలలో వీఆర్ఏ లుగా విధులు నిర్వహిస్తున్నవారు గతకొన్నిసం వత్సరాలుగా విధులు నిర్వహించడంలేదని ఆయాగ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ధూళిపూడిసౌత్ గ్రామపంచాయతీలో వీఆర్ఏ సుమారు రెండు సంవత్సరా లుగా గైహాజరవుతున్నప్పటికీ ప్రతినెల జీతం మాత్రం రెవెన్యూ అధికారులు అందజేస్తున్నారు. వెనిగళ్ళ వారిపాలెం వీఆర్ఏ వయోభారంతోఉన్నందున అతని కుమారుడు అనధికారంగా అప్పుడప్పుడు అతని తండ్రి విధులను నిర్వహిస్తూ జీతం పొందుతున్నాడని ఆరోపిస్తున్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, కార్యవర్గ ఎన్నిక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన కారవర్గం ఎన్నిక గురువారం స్థానిక యు టి యఫ్ కార్యాలయం నందు నిర్వహించబడింది.ఈ ఎన్నిక నందు మండల ప్రధాన కార్యదర్శిగా వి.సురేష్ కుమార్,అధ్యక్షులుగా ఎండి అల్తాఫ్ హుస్సేన్,గౌరవ దృక్షులుగా ఎం శ్రీనివాసరావు. కోశాధికారిగా ఎస్.కె బాజీ బాబు ఎన్నికయ్యారు.

## సర్వేకు ప్రజలు సహకరించాలి: కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తర్వుల మేరకు పురపాలక సంఘ పరిధిలో హౌస్ హోల్డ్ సర్వే, గృహ జియో ట్యాగింగ్ సర్వే నిర్వహించబడుతుంది. కావున పట్టణ ప్రజలందరూ సర్వేను నిర్వహిస్తున్న సచివాలయ కార్యదర్శులకు, పురపాలక సంఘ సిబ్బందికి సహకరించాలని మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అప్రమత్తతో అవగాహన కలిగి ఉండాలని సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ హజరత్తయ్య అన్నారు. గురువారం పట్టణంలోని గురుకుల పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న నేరాలు రోడ్డు ప్రమాదాలు మరియు మాదకద్రవ్యాలు వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి నిమిషం సెల్ ఫోన్ లేనిదే ఏ పని చేయలేక పోతున్నామని, ప్రతిదీ సెల్ఫోన్తోనే లింకు ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ బ్యాంక్ అకౌంట్ పాన్ కార్డు ఆధార్ కార్డ్, పెన్షన్, పౌర సరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. కాల్స్, ఫేస్బుక్ ట్విట్టర్ వాట్సప్ అకౌంట్‌లోకి వచ్చే అనుమానిత లింక్స్ మెసేజ్లు పట్ల విద్యార్థులు జాగ్రత్త వహించాలని సూచించారు. బ్యాంకు సిబ్బంది అని చెప్పి ఫోన్ చేసి ఓటీపీలు అడిగే వారి పట్ల జాగ్రత్త వహించాలని, పోలీస్ ఆఫీసర్స్ అని, మీపై కేసులు ఉన్నాయని చెప్పి ఫేక్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు, విద్యార్థులు పట్ల జరిగే నేరాలపై అవగాహనతో అపరిచిత వ్యక్తుల వల్ల బాధపడుతున్న బాధితులు ధైర్యంగా జరిగిన విషయం గురించి స్థానిక పోలీస్ స్టేషన్ నందు గాని 100 డయల్ చేసి ఫిర్యాదు చేయవలెనని అన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పనుల మీద బయటకు వచ్చినప్పుడు అపరిచిత వ్యక్తుల వాహనాలు ఎక్క రాదని సెల్ఫీలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పని మీద బయటకు వచ్చిన సమయంలో కుటుంబ సభ్యులకు సమాచారం తెలియపరచాలని అన్నారు. ప్రతి ఒక్కరు లైసెన్స్ లేకుండా వాహనాలు నడప రాదని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ విధిగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ప్రధానంగా మాదక ద్రవ్యాలు కలిగి ఉండడం, రవాణా చేయడం చట్టపరమైన నేరమని వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు. మాదక దవ్యాలు రవాణా విషయం గురించి సమాచారం ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్ నందు తెలియపరచాలని, రవాణా చేయు వ్యక్తులకు సహకారం అందించకుండా దూరంగా ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల వాడకం వలన జరిగే ఇబ్బందులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐబి మహేంద్ర, ప్రిన్సిపల్ రమాదేవి, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## నారాయణ విద్యాసంస్థల విద్యా బోదన భేష్:డిఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రకాశం జిల్లా నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక కాపు కళ్యాణ మండపం నందు ఆరేటర్ స్కూలు స్థాయి భాగంలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోలు పట్టణ డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ విషయ పరిజ్ఞానంపై అనర్గలంగా మాట్లాడటానికి అవసరమైన సూచనలు చేశారు. నారాయణ విద్యాసంస్థల ఏజియం పెద్దిరెడ్డి, వేదవతి మన్నెం శ్రీనుల, టాప్ స్కిల్ హెడ్ సాదిక్, జీవన్, కోఆర్డినేటర్స్ శ్రీహరి సుబ్బారావు స్వాతిల విద్యార్థుల ప్రతిభాపాటవాలను కొనియాడారు. పాఠశాలల ప్రిన్సిపాల్స్ కిరణ్ కుమార్, వలి, సుందర్, నీరుప్ విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. కార్యక్రమంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

## దళితుల సాగును నష్టపరిచిన అగ్ర కులస్థులపై పోలీసులకు ఫిర్యాదు చేయాలి

**- తహశీల్ధార్‌తో నీలం నాగేంద్రం డిమాండ్ -**



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: పది రోజుల్లో చింతలపాలెం ప్రభుత్వ భూములను పరిశీలించి, ఎస్సీ ఎస్టీల సాగుకి ఆటంకం లేకుండా చూస్తానని, సమస్య పరిష్కారం కాకుంటే, ఎస్సీ ఎస్టీల పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని తహసిల్దార్ సంజీవరావు దళిత నేత నీలం నాగేంద్రరావుకు తెలిపారు. గురువారం తాళ్లూరు వచ్చిన దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, స్థానిక ఎస్సీ ఎస్టీలతో కలసి తహసిల్దార్‌ను కలిశారు. చింతలపాలెం భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎస్సీ ఎస్టీల సాగు సమస్య పరిష్కారం కాకుంటే, ప్రభుత్వ భూముల్ని ఆక్రమించి, ఎస్సీ ఎస్టీల పంటను ధ్వంసం చేసిన వ్యక్తులపై రెవెన్యూ పోలీసు అధికారులకు లేఖ రాస్తానని తహసిల్దార్ సంజీవరావు దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావుకు హామీ ఇచ్చారు. తహసిల్దార్ సంజీవరావును కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దార అంజయ్య, కాకుమాను రవి, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు గంటా సుబ్బారావు, అనపర్తి ఆదాం, జనుమాల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## డిఎఫ్ఓను కలసిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వ ర్యంలో పట్టణ డిఎఫ్ఓ ఆఫీస్‌లో డిఎఫ్ఓ నిషా కుమారిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈసమావేశంలో దిగువ మెట్ట చెక్ పోస్ట్ మీదుగా అక్రమ గోవుల తరలింపును అడ్డుకోవాలని, అలాగే ప్రతి కంటైనర్ ను చెక్ చేసి గోవులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఎస్‌సీ మోర్చ మట్టేమల్ల పుల్లయ్య, ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బాదుల్లా, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, ఓబిసి పట్టణ అధ్యక్షులు కొప్పుల నరసింహులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, యువ నాయకులు కె.కృష్ణ పాల్గొన్నారు.

## 26న సంయుక్త కిసాన్ మోర్చా మహాధర్నాను జయప్రదం చేయండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 26న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక, గిరిజన, వృత్తి సామాజిక సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ చుండూరి రంగారావు ప్రజలకు పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్యలు అధ్యక్షతన గురువారం సాయంత్రం పూల సుబ్బయ్య భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పన్నులు కట్టేది పేద ప్రజలు కాగా, ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు భారీగా బ్యాంకు రుణాలు దోచిపెడుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతుసంఘం ప్రధానకార్యదర్శులు కే.వీరారెడ్డి, పమిడి వెంకట్రావులు, సిపిఐ మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ బాలనాగయ్య, జిల్లా రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షులు కొండారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి డికె ఎం రఫీ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.ఖాసిం, నాయకులు సిహెచ్ వీరయ్య, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అభివృద్ధి పనులు




మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని మద్దిపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇటీవల కురిసిన వర్షాలు కారణంగా పిచ్చి మొక్కలు, గడ్డి మోకాలు ఎత్తున మొలచి విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మండల అధికారులకు, పంచాయతి అధికారులకు విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించిన సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు వార్డు నెంబర్లు నవులూరి శివ కృష్ణ, నూనె శ్రీను, కార్యదర్శి నూరుల్లాతో కలసి కళాశాలను సందర్శించి వెంటనే జేసీబీని పిలిపించి మరమ్మత్తులు ప్రారంభం చేశారు.

## టిడిపి ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుంది: కోటపాటి శేషయ్య



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామాయపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోటపాటి శేషయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలని అన్నారు. అలాగే మండలంలో నెంబర్ వన్ స్థానంలో ముప్పాళ్ళపాడు పంచాయతీని సభ్యత్వం నమోదు చేసేందుకు మా వంతు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దిశనం వెంకటేశ్వర రెడ్డి, పెరుమాళ్ల బాలయ్య, కంచం గురుస్వామి, కాశయ్య, బాల గురువయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ సభ్యులతో పెండింగ్‌లోను కట్టించాలి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో వెలుగు గ్రామసభ నిర్వహించారు. ఏపిఎం దేవరాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని గ్రూపుల సభ్యులు వారు తీసుకున్నటువంటి లోను బకాయిలు ఉన్నట్లయితే పెండింగ్లో ఉన్నట్లయితే వెంటనే విఓఏలు కట్టించాలని తెలిపారు. సమయానికి గ్రూపు లోను కడితే మరల బ్యాంకులో లోను త్వరగా వస్తుందని గ్రూపు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిసి సుచంద్ర, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డవరం గ్రామంలో గ్రామీణ అభివృద్ధి పథకంలో భాగంగా ఎం.జి. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ 80 లక్షల నిధులతో అంతర్గత సిమెంటు రోడ్డులు, సైడ్ కాలువ నిర్మాణంకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అడక స్వాములు టెంకాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు పంచాయతీ రాజ్ ఏఈ పాలపర్తి రవిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్లంపూడి శ్రీనివాసరావు, కుంచాల రామాంజీ, మల్లిపెద్ది రాజా, కాట్రగడ్డ వెంకట సుబ్బారావు, పరుచూరి శేఖర్, చెన్నుపాటి కోటి, కుంచాల శ్రీను, మోరపోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన క్యూసి జేఈ డి.ప్రసాద్



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీలు నందు సిమెంట్ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను తప్పక పాటించాలని క్యూసి జెఈ డి.ప్రసాద్ పేర్కొన్నారు. మండల పరిధిలోని దొడ్డవరప్పాడు గ్రామ పంచాయతీలో గ్రామీణ అభివృద్ధి పథకం కింద ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ 20 లక్షలు నిధులతో గ్రామంలోని 420 మీటర్లు అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టుగా గురువారం నాణ్యత ప్రమాణాలు పరిశీలించడం జరిగింది.పంచాయతీరాజ్ ఏఈరవిబాబు, ఇంజనీరింగ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ప్రమాదాల నివారణపై అవగాహన



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని గుమ్మలంపాడు, ఎనికెపాడు తక్కెళ్ళపాడు, ఏండ్లూరు గ్రామాల్లో గురువారం సైబర్ క్రైమ్, ప్రమాదాలు నివారణపై ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. శ్రీకాంత్ బాబు పర్యవేక్షణలో సంతనూతలపాడు ఏఎస్ఐ జి వెంకట్రావు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

## నూతన షాపింగ్ కాంప్లెక్స్ శంకుస్థాపన పూజ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం జిబిసి రోడ్డు పోలేరమ్మ గుడి వెనుక రౌద్రం బార్ అండ్ రెస్టారెంట్ పక్కన ఉన్న స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ కొరకు శంకుస్థాపన పూజ కార్యక్రమం చేశారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ. సుమారు 50 దుకాణాల ఏర్పాట్లుకు సంబంధించి ప్లాన్ డిజైన్ పత్రాన్ని చూపించి పట్టణ ప్రముఖులు తో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భోగి రెడ్డి రమేష్ రెడ్డి, తెదేపా నాయకుడు అల్లం గోపి కృష్ణ, ఎస్సీ సెల్ నాయకుడు ఆంద్రీయ, పెద్ది సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు పేరలి విద్యార్థులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఈ నెల 20 న మంగళగిరి మండలం పెనుమాక జడ్పి హైస్కూల్ లో జరిగిన అండర్-14, అండర్- 17, S.G.F. జిల్లా సెలక్షన్స్లో లో పాల్గొని గుంటూరు జిల్లా జట్టుకు పి. వెంకట బ్రహ్మ చరణ్ రెడ్డి,పి. ఆంజనేయ షణ్ముఖ రెడ్డి,ఎం.నంద గోపాల్ రెడ్డి ,జె.షైనీ ,ఎస్ వైష్ణవి, డి.స్రవంతి, ఎం.వర్షిణి ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యా యరాలు వి.అపర్ణ తెలియజేసినారు.ఎంపికైన విద్యా ర్థులు త్వరలో తిరుపతి, గుంటూరు జిల్లాలలో జరిగే ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి, అండర్-17, అండర్-14, త్రోబాల్ పోటీలలో పాల్గొంటారని వ్యాయామ పాధ్యాయులు కె.తిరుపతిరావు తెలిపారు.విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ ఎం సి. చైర్మన్ దాసరి రత్నరాజు, సర్పంచ్ మల్లెల వెంకటేశ్వర్లు, గ్రామపె ద్దలు అభినందనలు తెలియజేసినారు. రాష్ట్ర స్థాయిలో కూడ ఉత్తమ ప్రతిభ కనుపరచి పాఠశాలకు, పేరలిగ్రా మానికి మంచిపేరు సంపాదించాలని ఆకాంక్షించినారు.

## మృతుని కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో 1987బి88 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదివిన గుంటూరు దేవదాసు ఇటీవల మృతి చెందారు.మృతుని కుటుంబాన్ని ఆదుకొనుటకై అతని బాల్య స్నేహితులు మైత్రి విద్యాసేవా సమితి సహకారంతో లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. మృతుని పిల్లల చదువు కొరకు నగదును అందించారు. పిల్లలు ఇంకా ఉన్నత చదువులు చదవాలంటే ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈకార్యక్రమంలో మైత్రి విద్యాసేవా సమితి అధ్యక్షురాలు ఉషారమణి, ఉపాధ్యక్షులు తిరువీదుల దేవాజీ,సెక్రెటరీ శ్రీనివాస్ ట్రెజరర్ య ర్రం శెట్టి విజయసారధి, పోతాబత్తుని రమణ,ఆలపాటి సురేంద్ర,ఆరేపల్లి సుబ్బారావు,సలీ ముద్దిన్,రజని,కంచె రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలు పెన్షన్ తీసుకోపోతే శాశ్వత వలస కింద పెన్షన్ నిలుపుదల: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో బకాయిల చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఏ కారణం చేతనైనా పింఛనుదారుడు పింఛను తీసుకోకుంటే వారిని పరిగణనలోకి తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గత మూడు నెలలుగా పింఛన్ అందుకోలేని వారికి ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తుందన్నారు. బకాయిల చెల్లింపు విధానం నవంబర్ నెల నుండి అమలులోకి వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. డిసెంబర్ నెల ఒకటో తేదీ నుండి పింఛన్ నగదు విడుదల చేస్తామన్నారు. ఆ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎవరైనా ఒక నెలలో పింఛన్ ను (తాత్కాలిక వలస) తీసుకోలేకపోతే రెండో నెలలో ఒక నెల బకాయితోపాటు నెల పింఛను విడుదల చేస్తామన్నారు. రెండో నెల కూడా పింఛన్ తీసుకోలేని పింఛన్ లబ్ధిదారులు ఉంటే వారికి ఇస్తామని, అలాగే మూడో నెలలో పింఛన్ విడుదల చేస్తామన్నారు. తదుపరి పింఛన్ తీసుకోలేకపోతే అలాంటి వారిని శాశ్వత వలసల కింద పరిగణిస్తూ పింఛన్ నిలిచిపోతుందన్నారు. పింఛన్ కు సంబంధించిన నగదు ప్రభుత్వానికి తిరిగి చెల్లింపులు చేయకుండా మండల, జిల్లా స్థాయిలో ఉన్న నగదును గుర్తించాలన్నారు. ఆ నిధుల నుండి పింఛన్ లబ్ధిదారులకు బకాయిలు చెల్లించేలా ఎండిఓ లు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. పింఛన్ బకాయిల చెల్లింపులకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.

# బాపట్ల అభివృద్ధికి కృషి చేయండి: కోన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: కలుషిత పరిశ్రమలను బాపట్ల పరిసర ప్రాంతాల నుండి తరలించి కలుషిత ప్రాంతాలుగా గుర్తించిన నిజాం పట్నం, చిన్నగంజం కు తరలించి బాపట్ల సముద్ర తీర ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అన్నారు మాజీ శాసనసభ్యుడు కోన రఘుపతి. ఎనిమిదవ రోజు శాసనసభ సమావేశాలు జీరో బడ్జెట్ ప్రసంగంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తన మొదటి ప్రసంగం మెడికల్ కళాశాల పునః ప్రారంభం గురుంచి ప్రస్థావించిఉంటే బగుండేదని కానీ పర్యాటక రంగం పై మాట్లాడారని అది కూడా మంచి ప్రస్తావనే అయినప్పటికీ కాలేజ్ నిలుపుదల పై ప్రశ్నించి ఉంటే సిఎం కు తెలిసేదని అన్నారు. జిల్లా కేంద్రం బాపట్ల ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మెడికల్ కాలేజ్ నిర్మాణం పూర్తి అయితే బాపట్ల పట్టణానికి కూతవేటు దూరంలోనే వుంటుంది రైల్వే స్టేషన్ కు దగ్గర ఉంటుంది. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల మాజి ముఖ్య మంత్రి జగన్ ను అడిగి తెచ్చుకున్నదని అన్నారు. సూపర్ స్పెషాలిటీ హాస్పటల్,500 పడకల ఆసుపత్రి, పెర మెడికల్, నర్సింగ్ కళాశాల అన్ని కూడా ఒక గొడుగు కిం దకు వస్తాయని దీని ద్వార 12000 మంది జిల్లా ఆసుపత్రికి వచ్చే క్రమంలో బాపట్ల ఆర్థికంగా అభివృద్ధి పుంజుకుంటుంది అని ఎంతో ఆశ పడి మిగితా ప్రాంతాల్లో జిల్లా కేంద్రం ఇచ్చిన చోట మెడికల్ కళాశాల ఇవ్వటం బాపట్ల ఒకటే నని అన్నారు. అప్పట్లో మనం 2023లో ముఖ్య మంత్రి ద్వార కేంద్రానికి పంపించిన ప్రతిపాదనలు ప్రత్యేకంగా మరుప్రోలు వారిపాలెం ఎన్ హ 216 బైపాస్ నుండి పండురంగాపురం, దేవనూతల ఏదైతే శాసన సభలో ఎంఎల్ఏ ప్రస్థావించారో బ్రిటిష్ కాలంలో 80 అడుగుల డొంక అది 60 అడుగులని ఓడరేవు హైవే కు కలిపేందుకు కృషి చేయాలని కోరారు.

# హెడ్ కానిస్టేబుల్ నాగరాజును అభినందించిన ఎస్పీ



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగంలో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ నాగరాజు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటారు. 40 ప్లస్ విభాగంలో షాట్ పుట్ లో స్వర్ణ, జావలిన్ త్రోలో రజత పతకాలు సాధించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నాగరాజును దుశ్శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలు వెస్ట్ బెంగాల్ లోని న్యూ కూచ్ బీహార్ స్టేడియంలో నవంబర్ 15 వ తేది నుండి 17 వ తేది వరకు జరిగాయి. ఈ పోటీలలో ఇండియా, బాంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, థాయిలాండ్ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ శాఖ నుండి 40 ప్లస్ విభాగంలో షాట్ పుట్, జావలిన్ త్రో క్రీడలలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ నాగరాజు పాల్గొన్నారు. షాట్ పుట్ లో స్వర్ణ పతకం, జావలిన్ త్రో లో రజత పతకం సాధించి బాపట్ల జిల్లా పోలీస్ శాఖ సత్తా అంతర్జాతీయ స్థాయిలో చాటారు. 2002 లో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా నియమితులైన నాగరాజు ప్రస్తుతం చీరాల టూటౌన్ పరిధిలో ఎస్బి విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నాగరాజు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటి 40 ప్లస్ విభాగంలో షాట్ పుట్, జావలిన్ త్రో లలో స్వర్ణ, రజత పతకాలు సాధించి జిల్లా పోలీస్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప చేయడం అభినందనీయమన్నారు. స్పోర్ట్స్ మీట్ లో నిర్వహించే వివిధ రకాల క్రీడా పోటీలలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలని ఎస్పీ సూచించారు. జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ పాల్గొన్నారు.

## క్రీడ మైదానం స్థల సేకరణకు ఆదేశాలు జారీ



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాకు తలమానికంగా నిలిచేలా క్రీడాకారులు అందరికి అందుబాటులో ఉండేలా అన్ని వసతులతో గచ్చిబౌలి స్టేడియం లాంటి స్టేడియం ను బాపట్ల లో నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ని ఆదేశించారు. లోక్ సభ ప్యానెల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ వెంటనే కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది స్టేడియం ఏర్పాటుకు స్థల పరిశీలన కొరకు తగు చర్యలు చేపట్టారు. ఎంపీ చొరవను అభినం దిస్తూ పలువురు ప్రముఖులు, క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కురిచేడు వద్ద గల ఎన్ఎస్పి కెనాల్‌లో దూకి ఆత్మహత్య చేసుకోబోతున్న వృద్ధుడిని రక్షించి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందిం చారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.కురిచేడుకు చెందిన వి. బ్రహ్మారెడ్డి (69) కుటుంబ, ఆరోగ్య సమస్యల వలన మనస్తాపం చెంది 11.11.2024న మధ్యాహ్నం సుమారు 1.30 సమయంలో ఎన్ఎస్పీ కెనాల్ వద్దకు వెళ్లి దానిలోకి దూకి ఆత్మహత్యాయత్నం చేసుకోబోతున్న వృద్ధుడిని స్థానికులు చూసి కేకలు వేయడంతో అది గమనించిన కురిచేడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు విజయకుమార్ (పిసి. 283) మరియు ప్రసన్న బాబు (పిసి. 2459) వెంటనే స్పందించి ఈతగాళ్ళను కాలువలోకి దింపి వృద్ధుడు ప్రాణాలను కాపాడారు. అనంతరం ఆ వ్యక్తికి ఆత్మహత్యలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ నిర్వహి ంచి అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు. వెంటనే స్పందించి సదరు వ్యక్తి ప్రాణాలను కాపాడిన పోలీసు సిబ్బందికి వారి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ మంచి పనితీరు కనబర్చిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# క్విస్ ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెంగముక్కపాలెంలో గల క్విస్ ఫార్మసీ కళాశాలలో బెంగళూరికి చెందిన ఏ.జీ.ఎస్.హెల్త్ కంపెనీ ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు ఏర్పాటు చేశారు. ఈ ఎంపికల్లో పాల్గొన్న విద్యార్థులకు టెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్లు నిర్వహించి 43 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఉద్యోగ అవకాశాలు పొందిన ఫార్మసీ విద్యార్థులకు కళాశాల ఫౌండర్ చైర్మన్ డాక్టర్. ఎన్. సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్. ఎన్. శ్రీగాయత్రి, అకాడమిక్ డీన్ చల్లారాం స్వా మి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్. కిషోర్ బాబు, ఫార్మసీ కళాశాల అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియ చేశారు. ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ యూనిట్ కోర్డినేటర్ బీ. శశిధర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యం



దర్శి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృధి ఎన్డీయే కూటమితో సాధ్యమని, దానికి కట్టుబడి ఉన్నామని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ స్పష్టం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

గురువారం అసెంబ్లీ సమావేశాలలో పలు కీలక నిర్ణయాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. కర్నూల్‌లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించటంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి గత ప్రభుత్వం తెచ్చిన చెత్త సంస్కరణలను ఎత్తివేసి అనేక బిల్లులను తీసుకురావడం జరుగుతుందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అభిప్రాయపడ్డారు. నేడు మహిళలకు ఒక శుభవార్తగా చెప్పవచ్చు ప్రతి ఇంటికి ప్రతి వ్యాపార సంస్థకు గత వైసిపి ప్రభుత్వం వేసిన చెత్త పన్నులు తొలగిస్తూ నేటి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానించడం శుభ పరిణామం అన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చక చక అడుగులు వేస్తుందని దర్శి టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం సిఎం ఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, మహిళలు, కార్య కర్తలు, అభిమానులు ఉన్నారు.

# వెనుకబడిన ప్రకాశం అభివృద్ధికి సహకరించండి

## జిల్లాకు ప్రత్యేక నిధుల కేటాయించాలి

### అసెంబ్లీలో ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వెనుకబడిన ప్రకాశం జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి జిల్లా సమగ్రాభివృద్ధికి సహకరించాలని సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్ అసెంబ్లీలో కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశంలో ప్రకాశం అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం సహకరించాలని బీఎన్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హాయంలో ప్రకాశం జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన తర్వాత వెనుకబడిన ప్రకాశం జిల్లాగా గుర్తించి, అభివృద్ధికి బాసటగా నిలవడం అభినందనీయం అన్నారు. అలాగే ప్రత్యేక నిధులు కేటాయించి ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పెద్ద పీట వేయాలని ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ కోరారు.

# రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పాకల విద్యార్థులు ఎంపిక



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రాష్ట్రస్థాయి జూడో పోటీలకు పాకల విద్యార్థిని ,విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్ ప్రసాద్ గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా స్థాయి జూడో ఎంపిక కార్యక్రమంలో అండర్-19 విభాగంలో వివిధ వెయిట్ కేటగిరిలలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య తెలిపారు. బాలికల విభాగంలో కె.లేఖనందన(-36), సి.హెచ్. సుస్మిత(-40), వి.హిమశ్రీ (-44), వి.కీర్తి (-48), కె.దీపిక (-52), వి.శ్రావణి (-57),కె.మేరీ స్వీటీ(-63), వి.అంకమ్మ (-70) బాలుర విభాగంలో ఈశ్వర్ కుమార్ (-40), ఎ.థామస్ (-45), పి.ఉదయ్ కుమార్(-50),కె.యాదగిరి (-55),వి.దిలీప్ (-60), వి.ప్రశాంత్, ఎనోష్ (-81)కేజిల విభాగంలో ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. వీరు ఈనెల 23నుంచి 24 వ తేదీ వరకు తిరుపతి జిల్లా రేణిగుంటలో జరిగే జూడో పోటీలలో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలి

## ఎంపి మాగుంటకు ఉద్యోగుల వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: మీటర్ రీడర్స్ సమస్యలను పరిష్కరించాలని ఒంగోలు పార్లమెంట్‌సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఉద్యోగులు వినతిని అంద జేశారు. గురువారం ఒంగోలులోని మాగుంట కార్యా లయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి రూపంలో సమస్యలను వివరించారు. మాగుంటను కలిసిన వారిలో నాయకులు కుంచాల సిద్దయ్య, శివనాగార్జున, బి.సిద్దయ్య, శివప్రసాద్ పాల్గొన్నారు.



# అతిపెద్ద గర్భాశయ కణితి తొలగింపు

## శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డా. చాపల వంశీకృష్ణ



ఒంగోలు,మేజర్‌న్యూస్: ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అతిపెద్ద గర్భాశయ కణితి తొలగించడం జరిగిందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ ఎముకలు, కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ తెలియజేశారు. దర్శి ప్రాంతానికి చెందిన ఒక మహిళ కొంత కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధ పడుతూ శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రముఖ సీనియర్ ప్రసూతి, గర్భకోశ, స్త్రీ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారిని సంప్ర దించారు. డాక్టర్ శాంత కుమారి 8 నెలల గర్భవతి సైజులో ఉన్న ఆ మహిళ పొట్టను పరీక్షించగా అతిపెద్ద అండా శయ కణితి ఉందని నిర్ధారించుకొని, వెంటనే ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. డాక్టర్ శాంత కుమారి వైద్య బృందం ఆపరేషన్ చేసి ఆ కణితిని విజయవంతంగా తొలగించారు. ఈఆపరేషన్‌లో పాల్గొన్న బృందాన్ని డా వంశీ కృష్ణ, మహిళా బంధువులు అభినందించారు.

# కల్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన విధుశేఖర భారతీస్వామి



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని మిన్నే కళ్ళు గ్రామంలో మహా మాతృశ్రీ తంగిరాల అనంత లక్ష్మమ్మ స్మారక కళ్యాణ మండపానికి శృంగేరి జగద్గురు విధుశేఖర భారతి స్వామి వారి అమృత హస్తాలతో గురువారం శంకుస్థాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. సుమారు 40 లక్షల వ్యయంతో ఈ కళ్యాణ మండపాన్ని స్వామి వారు నిర్మిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు ముందుగా గ్రామంలోని అన్ని దేవాలయాలలో స్వామి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కళ్యాణ మండపానికి మరియు అర్చకుల వసతి సముదాయానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని విధుశేఖర భారతి మహాస్వామి వారు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వామివారికి ఘన స్వాగతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ బొల్లినేని రామకృష్ణ గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



పంగులూరు, మేజర్‌న్యూస్: సచివాలయాలలో నిర్వహించే అన్ని రకాల సర్వేలను సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని పంగులూరు ఎంపీడీవో కే.స్వరూపారాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని ఒకటో సచివాలయం, అంగన్వాడీ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్వరూప రాణి మాట్లాడుతూ సచివాలయ సిబ్బందికి ప్రభుత్వం నిర్వహించే అన్ని రకాల సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ సమయ పాలన పాటించి హాజరు నమోదుచేయాలని ఆదేశించారు. అంగన్వాడి సెంటర్ నందు రికార్డును స్టాక్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్ డి సుమంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాంబాబు, మహిళాపోలీస్ రాయిని సంధ్య పాల్గొన్నారు.

# నేరాలను నియంత్రించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ దామోదర్ పోలీస్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : క్షేత్ర స్థాయిలో సైబర్ మోసాలు, రోడ్డు ప్రమాదాలు, గుడ్, బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాల వలన జరిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచించారు. జిల్లాలోని పోలీసు అధికారులు, గ్రామ వార్డు మహిళా పోలీసులతో గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళా పోలీసులు 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' మధ్య తేడా తెలియ జేయడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం, స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, వరకట్నం, చట్టాలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ గురించి, రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయాణాల్లో పాటించాలని సూచించారు. గ్రామ, వార్డు స్థాయిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు గురించి, అసాంఘిక కార్యకాపాలకు సంబంధించిన సమాచారాన్ని ముందుగా సేకరించి సంబంధిత అధికారులకు తెలియపరచాలన్నారు.





# జాతీయ స్థాయి హాకీ పోటీలకు మైనంపాడు విద్యార్థులు ఎంపిక



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 3, 4, 5 తేదీలలో నెల్లూరు జిల్లాలో జరిగిన అండర్ 17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో ప్రకాశం జిల్లా బాలురు, బాలికల జట్లు తరపున ప్రాతినిధ్యం వహించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైనంపాడు విద్యార్థులు టి.శృతి, కె.చరణ్‌కుమార్ ప్రతిభ కనబరిచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు డివిఎల్.నరసింహారావు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 22 నుండి 27 వరకు హర్యానా రాష్ట్రంలో జరగనున్న జాతీయస్థాయి హాకీ టోర్నమెంట్లో పాల్గొంటారని పి.ఈ.టీ తిరుమలశెట్టి రవికుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి మార్గదర్శి భగవద్గీత

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరికి మార్గదర్శి భగవత్ గీత అని కె.జి.బి.వి ప్రిన్సిపాల్ సునీత అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో భగవత్ గీత పుస్తకాలను జాష్టి లక్ష్మి వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. పొలవరం, వేంపాడు, ముండ్లమూరులోని మోడల్ స్కూల్, కె.జి.బి.వి పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలలోని 500 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. గీత సారాంశం అనుసరిస్తూ ప్రతి విద్యార్థి ఆదర్శవంతులుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భైరవకోనలో ప్రముఖుల పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన భైరవకోనలో గురువారం సిఎస్ పురం పట్టణానికి చెందిన పంచాయతీ ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య కుమారుడు అమెరికాలో స్థిరపడిన నాట్స్ అధ్యక్షుడు పాములపాటి మదన్ మోహన్,పలువురు నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక జలపాతం వీక్షించి అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, ఉపసర్పంచ్ పి.నరసయ్య, నాట్స్ అధ్యక్షుడు పాములపాటి మదన్, కోవిలంపాడు మాజీ సర్పంచ్ సయ్యద్ బీబీదౌలత్, గ్రంది హేమసుందరం, విక్రంరాజు, పి.సత్యం, పి.తిరపతయ్య, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడల్లో కదిరి వ్యవసాయ విద్యార్థుల ప్రతిభ




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆచార్య యన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధ్వర్యంలో బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన అంతర కళాశాలల క్రీడాపోటీల్లో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రాణించి అవార్డులు అందుకున్నారు. ఈసందర్భంగా లాంగ్ జంప్ క్రీడలో కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో రెండవ సంవత్సరం చదువుతున్న యమున మొదటి స్థానం అదేవిధంగా క్విజ్ పోటీలో సత్యదీప్, మనోజ్ కుమార్ మొదటి స్థానంలో రాణించి అవార్డులు అందుకున్నారు.ఈసందర్భంగా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ జి.కరుణాకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించిన కళాశాల విద్యార్థులకు సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అసంపూర్తి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి



కొమరోలు, మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో గృహ నిర్మాణం చేపట్టి అవి అసంపూర్తిగా ఉండి ఇంకా నిర్మాణాలు పూర్తికాని యజమానులు వెంటనే నిర్మాణాలను పూర్తి చేయకపోతే రద్దయ్యే అవకాశం ఉందని గురువారం గృహ నిర్మాణాలను పరిశీలన సందర్భంగా ఎంపీడీవో మస్తాన్ వలి తెలియజేశారు. ఈ సందర్భంగా దద్దవాడలోని లేఔట్ ను స్థానిక గృహ నిర్మాణ శాఖ ఏఈ కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించి అక్కడ లబ్ధిదారులతో మాట్లాడుతూ బేస్ లెవెల్, రూఫ్ లెవెల్ నిర్మాణాలు చేపట్టి,అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారులందరూ వెంటనే డిసెంబర్ లోపు నిర్మాణాలను పూర్తి చేయకపోతే ప్రభుత్వం అటువంటి లబ్దిదారులను రద్దుపరిచే అవకాశం ఉందని, కావున వెంటనే నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. అలాగే లబ్ధిదారులు గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్న వాళ్లకు, పొదుపు సంఘాల ద్వారా లోన్ ఇప్పించడం, అలాగే గృహ నిర్మాణ శాఖ ద్వారా ఇనుము, సిమెంటు వంటివి కూడా సహాయం అందించే అవకాశంఉన్నందున వెంటనే లబ్ధిదారులందరూ మేల్కొని నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు.

# ఇసుక తవ్విన ప్రదేశాన్ని తనిఖీ చేసిన అధికారులు



బాపట్ల, మేజర్‌న్యూస్: వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా ద్వారా బాపట్ల మండల పరిధిలో వివిధ ప్రదేశాలలో ఉచిత ఇసుక అనే ముసుగులో సాధారణ మట్టి / బుసక ను అక్రమంగా తరలిస్తున్నారు అనే అంశంపై తరచుగా వస్తున్న కథనాలపై విచారణ నిమిత్తం, క్షేత్రస్థాయిలో వాస్తవికతను తెలుసుకునేందుకు బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారిణి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బాపట్ల వారు, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి సంయుక్త తనిఖీ నిర్వహించారు. ఆ తనిఖీ సమయంలో బాపట్ల వెస్ట్ రెవిన్యూ గ్రామ పరిధిలో వెదుళ్ళపల్లి శివారు గ్రామ పరిధిలో బదిరుల పాఠశాలకు వెనుకవైపున త్రవ్వకాలు నిర్వహించబడుచున్న ప్రదేశాలను తనిఖీ చేయడం జరిగినది, కానీ తనిఖీకి వెళ్లిన సందర్భంలో ఆ ప్రదేశంలో ఎటువంటి వ్యక్తులు, యంత్రాలు కానీ లేవు, త్రవ్వబడిన గుంతలను పరిశీలించగా, తహశీల్దార్, బాపట్ల కార్యాలయ సిబ్బంది, గ్రామ రెవెన్యూ సిబ్బంది సంబంధిత త్రవ్వకాలు జరిగిన ప్రదేశము డి.కె పట్టా భూమి సర్వేనెంబర్ 130/3 గా గుర్తించామన్నారు. అక్రమ రవాణా చేయుచు పట్టుబడిన సుమారుగా 129 కేసులలో 25.7 లక్షలు రూపాయల అపరాధ రుసుమును వసూలు చేయడం జరిగినది. ఇకపై కూడా ఇటువంటి అక్రమ త్రవ్వకాలు, రవాణాకు పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

## కార్తీక వన సమారాధనతో ఐక్యమత్యం పెంపొందుతుంది



రేపల్లే, మేజర్‌న్యూస్: కార్తీక వన సమారాధన ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఐక్యమత్యం పెంపొందుతుందని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు అన్నారు. గురువారం ఓల్డ్ టౌన్ లోని రాచుర్ జమిందార్ కోట యందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజారోగ్య సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు, మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది కలయకతో కార్తీక వన సమారాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం చిన్న పెద్ద అనే ఉద్యోగులు తేడా లేకుండా సామూహికంగా భోజనాలు చేయడం సంతోషకరమన్నారు. మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్ర రావు మాట్లాడు తూ ప్రతి సంవత్సరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సిబ్బందికి కార్యాలయ ఉద్యోగులు సిబ్బందికి వన సమారాధనలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విశ్వనాథగుప్తా, కట్ట సుబ్బారావు, సిపిఐ పార్టీ నాయకులు నాగాంజనేయులు, గొట్టుముక్కల బాలాజీ, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రేపల్లె తాలూకా యూనిట్ అధ్యక్షులు కే అంకమ్మరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, వేణు, రాజేశ్వరి, దుర్గ ,అరుణ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు



రేపల్లే, మేజర్‌న్యూస్: రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో కృష్ణా నది ఒడ్డున ఇసుక అక్రమంగా తోవ్వుతున్నారని వచ్చిన సమాచారం అందుకున్న రేపల్లె మండలం తాసిల్దార్ శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బందితో, రేపల్లె సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు పోలీస్ సిబ్బందితో గురువారం విచారణ చేపట్టారు. పెనుమూడి గ్రామంలో బోట్లతో ఇసుక తీసే వారిని పిలిపించి విచారణ చేయగా వారు కృష్ణా నదిలో చేపలు పడుతూ జీవనం సాగిస్తూ ఉన్నామని, తమ అవసరాలకు చుట్టుపక్కల గ్రామాల వారికి ఇసుకను కృష్ణా నదిలో బకెట్లతో తీసి ట్రాక్టర్ 500 రూపాయల చొప్పున ఇస్తున్నట్లు తెలిపారు. అంతేగాక మేము పక్క మండలాల వారికి విక్రయించట్లేదని విచారణ సమయంలో తెలియజేసి నట్లు తాసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఇది మా జీవన ఉపాధిగా ఉన్నదని ఇది లేకపోతే మేము జీవించటం కష్టంగా ఉంటుందని గ్రామస్తులు తహశీల్దార్ దృష్టి కి తీసుకురాగా సమస్య ను ఉన్నత అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఇక్కడ ఎలాంటి ఇసుక తీయటానికి పర్మిషన్ లేదని, అక్రమంగా ఇసుక నదిలోంచి తీసి అమ్మిన ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని బోటు యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు.తహశీల్దార్ తో పాటు సీఐ మల్లిఖార్జున రావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు జి.ఒ.యం.యస్.నెం.36 ప్రకారం వేతనాల చెల్లింపు, వారికుటుంబాలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీలలో ఇంజనీరింగ్ విభాగాలైన వాటర్ సప్లై, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్స్, ఫిట్టర్, మెకానిక్, డ్రైవర్, టర్న్ కాక్, ఫంచరింగ్ వెల్డర్, పెయింటర్, గార్డినర్, కంప్యూటర్ ఆపరేటర్, వెటర్నరీ,సెక్యూరిటీ గార్డ్స్, వాచ్మెన్స్ తదితర విభాగాలకు చెందిన కార్మికులు 20 నుండి 25సం?లుగా ప్రజలకు ప్రభుత్వం తరుపున సేవలు అందిస్తున్నారన్నారు. వీరికి 2018 సంవత్సరం వరకు పారిశుద్ధ్య కార్మికులతోపాటు సమానంగా జీతాలు చెల్లించారని, కానీ ప్రస్తుతం పారిశుద్ధ్య కార్మికుల కంటే తక్కువ వేతనాలు ఇస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కరించి తమ కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తిరుపతిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదాం, ఇంజనీరింగ్ విభాగం మున్సిపల్ వర్కర్స్ అధ్యక్షులు ఉసురుపాటి సామేలు కార్యదర్శి జాన్, ఉపాధ్యక్షులు జి మార్కు, కోశాధికారి కె మారుతి తదితరులు ఉన్నారు.

## భద్రత అంశాలపై విద్యార్థులకు అవగాహన



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో భద్రత అంశాలపై స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు విద్యార్థినులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సింగంశెట్టి మల్లిఖార్జున రావు మాట్లాడుతూ సైబర్ నేరాలు, గంజాయి, స్త్రీలు, బాలికల మధ్య సంబంధాలు, నేరాలు, రహదారి ప్రమాదాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్. సుజిత సిబ్బంది పాల్గొన్నారు.

### కుట్టు శిక్షణ తరగతులను పర్యవేక్షించిన
## రోటరీ క్లబ్ సభ్యులు



మార్టూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో అమ్మ ఆశ్రమము నందు ఆశ్రమ నిర్వాహకులు గుంటుపల్లి చెందు పర్యవేక్షణలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ తరగతులను క్లబ్ అధ్యక్షలు యం.కోటేశ్వరరావు, కార్యదర్శి యం.సాంబశివరావు దర్శిం చారు. అనంతరం శిక్షణలోనే కొన్ని మెళ కువలు తెలియజేశారు. సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు కూడా పర్యవేక్షిం చారు.

## అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలి



జరుగమల్లి, మేజర్‌న్యూస్: కేంద్రాల్లో కార్యకర్తలు సమయపాలన పాటించక ఇటీవల సూర్య దినపత్రికలో అంగన్వాడి కేంద్రంలో పర్యవేక్షణ కరువు శీర్షిక ప్రచురించడంతో గురువారం జరుగుమల్లి సెక్టార్ సూపర్వైజర్ విజయభారతి కే.బిట్రగుంట గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అయితే కేంద్రాలు ప్రభుత్వం కేటాయించిన సమయం వరకు ఉండాల్సిన బాధ్యత తప్పదన్నారు. కేంద్రాల పిల్లల సంఖ్య పెంచేందుకు కార్యకర్తలు ఆయాలు కృషి చేయాలన్నారు. ప్రతి నెల పిల్లలను బరువు తీయించాలన్నారు. అలాగే పాఠశాలలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ఇస్తున్న పౌష్టికాహారం వాటిని వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అయితే కేంద్రాలు మోయకుండా కేటాయించిన సమయం వరకు ఉండి విధులు చేపట్టాలని కార్యకర్తలకు హెచ్చరించినట్టు సూపర్వైజర్ విజయభారతి తెలిపారు.

## పోలీసింగ్ ఉద్యోగం కాదు బాధ్యత: సీఐ మల్లికార్జున



కంభం, మేజర్‌న్యూస్: పోలీసింగ్ ఉద్యోగం మాత్రమే కాదని సమాజం పట్ల బాధ్యత అని సీఐ మల్లికార్జున రావు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సైబర్ నేరాలు-తాజా పోకడలు, గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగం, మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, బాల్య వివాహాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలనీ, యువత చైతన్య స్ఫూర్తిని కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు మంచి చెడు స్పర్శల మధ్య తారతమ్యాలను తెలుసుకోవాలని, బ్యాడ్ టచ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ఇన్స్పెక్టర్ నరసింహారావు, ఫిజికల్ డైరెక్టర్ మురళీ కృష్ణ, కళాశాల సిబ్బంది, పోలీసు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబు రావు విద్యాసంస్థల్లో జిల్లాఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదే శాల మేరకు పామూరు సిఐ భీమానాయక్ అధ్వర్యంలో సైబర్ నేరాలు చట్టాలపై సోషల్ మీడియా పోస్టులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పామూరు సిఐ భీమానాయక్, స్థానిక యస్ఐ ఆర్.సుమన్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ మోసాలపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా చట్టాలపై అవగాహన కలిగి మత్తుపదార్థాలు అలవాటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండి డ్రగ్స్ రహిత సమాజానికి కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిఐ భీమానాయక్, యస్ఐ ఆర్.సుమన్, వ్యవ సాయ ఉద్యానకళాశాలల డీన్స్‌డాక్టర్ పి.రఘుపతి, డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైడ్ కాలువల పూడికతీత పనులు



గుడ్లూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన గుడ్లూరులో గల బీసీ కాలనీ, రెడ్డిపాలెంలో జరుగుతున్న సైడ్ కాలువ పూడిక తీత పనులను మండల పరిషత్ అభివృద్ధి అధి కారి వై.వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్ట్యా పంచాయతీ అధికారులు సైడ్ కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి చంద్రశేఖర్, సర్పంచ్ శంకర్, బ్రహ్మయ్య జనసేన నాయకులు అన్నంగి చలపతి, మూలగిరి శీను పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిషోర్



గిద్దలూరు మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని పాములపల్లి గ్రామంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య మనవరాలు తనుజశ్రీ పుష్పాలంకరణ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్‌రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ లెక్చరర్ పోస్టుకు ఇంటర్వ్యూలు

కందుకూరు, మేజర్‌న్యూస్: స్థానిక తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీషు సబ్జెక్టు జూని యర్ లెక్చరర్ అతిథి అధ్యాపకునిగా పని చేయుటకు ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంగ్లీషు సబ్జెక్టులో 50శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలి. బుధవారం వారం కళాశాలలో జరుగు ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలన్నారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణం సరైనది కాదు

## కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి ఆక్షేపణ

కందుకూరురూరల్, మేజర్‌న్యూస్: కందుకూరు రెవెన్యూ ఆఫీస్ పరిధిలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ని కలిసి వినతిపత్రం అంద జేశారు. పెట్రోల్ బంకు ను దాదాపు పది పైగా ప్రభుత్వ ఆఫీసులు ఉన్న ప్రాంగణంలో నిర్మించా లని తీవ్ర ప్రయత్నం చేయటం సరైనది కాదు. ప్రభుత్వం వారు చెబుతున్నట్లు రెవెన్యూ పరిధిలోని ఈ బంకును నిర్మించాలని అనటం ఆక్షేపనీయం. పెట్రోల్ బంకు నిర్మాణం వలన ప్రభుత్వ ఆఫీసుల కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. అంతేకాదు చిరు వ్యాపారుల జీవనోపాధి కోల్పోతారని అభివృద్ధి మండలి ఆక్షేపిస్తుంది.తాసిల్దార్ స్పందిస్తూ గతంలోనే పెట్రోల్ బంకునకు నిర్మాణమునకు అన్ని అనుమ తులు రెవెన్యూ సిబ్బంది మంజూరు చేసి ఉన్నదని, ఈ బంక్ నిర్మాణం రెవెన్యూ భూమి పరిధిలోనే నిర్మాణం చేయవలసినదని తెలిపారు. అభివృద్ధి మండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా మేము దీనిని నిరసిస్తున్నామని ఉన్నతా ధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సరైన చర్య లు తీసుకొని, రెవెన్యూ ప్రాంతంలో మరొకచోట ప్రజలకు ఇబ్బంది లేని ఎక్కడైన పెట్రోల్ బంకు నిర్మాణం చేసుకొనుటకు అభివృద్ధి కమిటీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందు కూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, చింతర బోయిన నరేష్, సిహెచ్ గోపాల్, రేణమాల అయ్యన్న, డి ఆదిలక్ష్మి, టి కృష్ణారావు, జె. నరసింహ, యు మాధవరావు, ఎం.శ్రీను, ఎస్ కె.ఖుద్దీస్, ఎస్డి రబ్బాని, ఎస్కె రహమతుల్లా, బి.నాగరాజు, ఎస్కె మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## కండక్టర్ సుభాషిణిని పరామర్శించిన మిరియం శ్రీనివాసులు



కందుకూరు, మేజర్ న్యూస్: ఇటీవల జరుగు మల్లి మండలం కామేపల్లి గ్రామంలో విధి నిర్వ హణలో ఉన్న ఆర్టీసీ కండక్టర్ సుభా షిణి యాదవ్ భౌతిక దాడికి గురైన సందర్భంగా గురు వారం కందుకూరులోని సుభాషిని ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు మిరి యం శ్రీనివాసులు పరామర్శించారు. సుభాషిణకి తాము అండగా ఉంటామని శ్రీనివా సులు తెలిపారు. బాధి తురాలు నిందితుడు జైలు నుండి బయటకు వస్తే తన ప్రాణానికి హాని ఉందని భయపడు తుందని పోలీసు వారు సుభాషిని యాదవ్‌కు రక్షణ కల్పించా లన్నారు. ముఖ్యంగా నెల రోజుల క్రితం పొన్నలూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాదవ విద్యార్థిని, క్రీడాకారిణి అయిన పదవ తరగతి చదువు తున్న విద్యార్థిని మరణిస్తే సొంత నియో జకవర్గంలో యాదవ సామాజికవర్గానికి చెం దిన విద్యార్థిని కుటుంబాన్ని మంత్రి బాలవీరాంజ నేయస్వామి పరామర్శించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. త్వరలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలసి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యాద వుల మరణాలపై పోలీసు వారు వ్యవహరిస్తున్న తీరుపై వివరిస్తామన్నారు.

## కూటమి నాయకులపై వైసిపి నేతల ఫిర్యాదు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు సోషల్ మీడియాలో ఐ టిడిపి, జనసేన కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీద వారి కుటుంబ సభ్యుల మీద చేస్తున్న దుష్ప్రచారాన్ని, వికృత చేష్టలపై చర్యలు తీసుకోవా లని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్ రెడ్డి మండల కన్వీనర్ సుబ్బారెడ్డి మాజీ ఎంపీపీ మోషే, కోట కృష్ణారెడ్డి, కుమిత జయ రామిరెడ్డి, పులి ప్రసాద్‌రెడ్డి, చిమట సుబ్బారావు, గువ్వల శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, కొండారెడ్డి, బ్రహ్మారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, షేక్ కరిముల్లా, కాలేషావలి, వెంకట్రావు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అధిక ప్రయాణికులను ఎక్కించిన డ్రైవర్లపై కఠిన చర్యలు



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో అధిక ప్రయాణికుల ను ఎక్కించుకొని ఆటోలను నడిపితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వి.నాగ మల్లేశ్వరరావు ఆటో డ్రైవర్లకు హెచ్చరించారు. గురువారం ఆటో డ్రైవర్లకు ఎస్సై వి.నాగమల్లేశ్వర రావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూ రెన్స్, ఆర్ సి కాగితాలు కలిగి ఉండాలని తెలిపారు. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా ఆటో డ్రైవర్లకు చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టంగుటూరు ట్రంక్ రోడ్‌లో ఎక్కడ బడితే అక్కడ ఆటోలు పెట్టకుండా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, అలాగే ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూసుకోవాలని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు.



## జిల్లా స్థాయి చిత్రలేఖనంలో రాణించిన ప్రవీణ్‌కుమార్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బుధవారం ఒంగోలులో జరిగిన బంగారుబాల్యం పోటీల్లో మండలంలోని అంబవరం హైస్కూల్లో తొమ్మిదవ తరగతి చదువుతున్న గంధం ప్రవీణ్‌కుమార్ చిత్రలేఖనం పోటీల్లో విశేష ప్రతిభతో రాణించి జిల్లా స్థాయిలో మూడవస్థానం సాధించి బహుమతులు అందుకున్నాడు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా యస్పీ ఏ.ఆర్.దామోదర్ ప్రతిభ కనబరచిన విద్యార్థి ప్రవీణ్ కుమార్‌కు ప్రశంసాపత్రం, అవార్డు అందజేసి అభినందించారు. జిల్లా స్థాయి అవార్డు అందుకున్న విద్యార్థి ప్రవీణ్ కుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.హనుమంతరావు, ఉపాధ్యాయులు, స్థానికులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పలు అంశాలపై ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల వాడకం, రోడ్డు ప్రమా దాలు, మహిళలు, విద్యార్థులపై నిత్యం జరుగుతున్న నేరాల గురించి వివరించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తలు తీసుకొని మోసపోవద్దు అని తెలిపారు. మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండి ప్రమాదం నుండి తప్పించుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాములకు భోజన వితరణ అభినందనీయం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సి.ఎస్.పురంలోని పామూరు రహదారిలోని అయ్యప్ప పీఠంలో అయ్యప్పస్వామి, శివస్వామి, గోవిందస్వామి, ఆంజనేయస్వామి, భవానీమాత మాలధారణ స్వాములకు గురువారం పట్టణానికి చెందిన తోట మూర్తెయ్య రమ ణమ్మ దంపతులు కుమారుడు తోట నారాయణ లావణ్య దంపతులు మాలధారణ స్వాములకు భోజన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షదాతలను దీక్షాస్వాములు పీఠం పట్టువస్త్రాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పలు వురు మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంపై బురద జల్లడం సరికాదు

**వైద్య విద్య సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చింది జగనే**
**విధ్వంసాన్ని సృష్టించి, వైద్య విద్య చదవాలన్న పేదల కలల్ని ఛిద్రం**
**రెండో సంవత్సరం వైద్య విద్యార్థులకు గదుల్లేక షెడ్డుల్లో పాఠాలు**
**పులివెందుల వైద్యకళాశాలలో 47.5 శాతం బోధనా సిబ్బంది లేరు**
**ప్రభుత్వ వైద్య కళాశాలపై మండలిలో సభ్యుల ప్రశ్నలకు**
**వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరణ**

అమరావతి, మేజర్‌న్యూస్: వైద్య విద్యలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చిందే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి గురువారం శాసనమండలిలో సభ్యుల డిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ గత ప్రభుత్వం చేసిన తప్పులకు తమను ప్రాయశ్చిత్తం చేయమనడం అసంబద్ధమన్నారు. తమకు ఇస్తామన్న ఎంబిబిఎస్ సీట్లను వద్దని పేర్కొంటూ జాతీయ వైద్య మండలికి ప్రభుత్వం లేఖ రాసిన విషయం వాస్తవమేనా అనే ప్రశ్నకు సమాధానమిస్తూ అటువంటిదేమీ లేదన్నారు. ఇస్తామన్న వైద్య కళాశాలల్ని వద్దనే సమస్యే లేదన్నారు. రెండో విడతలో పులివెందుల కళాశాలతో పాటు మదనపల్లి కళాశాల విషయంలో కూడా రూ.475 కోట్లకు గాను రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని, మార్కాపురం కళాశాలకు రూ.475 కోట్లకు గాను రూ.46 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. ఆదోని కళాశాల విషయంలో కూడా కేవలం 10 శాతం నిధుల్ని మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. గత ప్రభుత్వం వైద్యకళాశాలల నిర్మాణాన్ని ఈ విధంగా గాలికొదిలేస్తే ఇప్పుడెలా మొదలుపెట్టగలమని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అనాలోచిత, లోపభూయిష్టమైన విధానాల వల్లే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. రూ. 8540 కోట్లకు గాను రూ.1400 కోట్లను మాత్రమే ఖర్చు చేసి గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విధ్వంసాన్ని సృష్టించి, వైద్య విద్య చదవాలనుకున్న పేదల కలల్ని ఛిద్రం చేసిందన్నారు. మొదటి విడత కాలేజీలతో పాటు, రెండో విడతలోని పులివెందుల వైద్య కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ విధానాన్ని తెచ్చింది జగన్మోహన్ రెడ్డి కాదా... అని వైసిపి సభ్యులనుద్దేశించి మంత్రి ప్రశ్నించారు. పైగా మాపై బురదజల్లడం సమంజసం కాదన్నారు. పులివెందుల వైద్య కళాశాలలో 47.5 శాతం బోధనా సిబ్బంది లేరని,



ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక 320 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే పులివెందులకు వెళ్లేందుకు ఒక్కరు కూడా ముందుకు రాలేదన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయంకు చెందిన రూ.400 కోట్లను గత ప్రభుత్వం దారిమళ్లించిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ నిధుల్ని వెనక్కి తీసుకొచ్చిందని మంత్రి వివరించారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించి జాతీయ వైద్య కమిషన్ నుండి లేఖ అందిన వెంటనే 2024-25 కాలంలో మౌలిక సదుపాయాల లోటుపాట్లు, తరగతుల ప్రారంభించటానికి ఫ్యాకల్టీ కొరత వంటి అంశాలపై వాస్తవిక సమాచారాన్ని రాష్ట్ర వైద్య విద్యా సంచాలకులు కమిషన్ కు తెలియచేశారన్నారు. టీచింగ్ ఫ్యాకల్టీ కొరతతో పాటు సివిల్ పనుల కొనసాగింపు, పరికరాల సేకరణలో కూడా జాప్యం జరిగిందన్నారు. ఆసక్తి వ్యక్తీకరణ లేఖ(లెటరాఫ్ ఇంటెంట్) అందిన తరువాత జాతీయ వైద్య కమిషన్ నిబంధన ప్రకారం అనుమతి లేఖను పొందడం కోసం నిర్ణీత ప్రమాణాల మేరకు అన్ని మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ లభ్యతను నిర్ధారిస్తూ సంబంధిత శాఖ కార్యదర్శి ఒక లిఖితపూర్వక వాగ్దానం ఇవ్వాల్సి వుంటుందని మంత్రి వివరించారు. లోటుపాట్ల దృష్ట్యా ప్రభుత్వం అటువంటి వాగ్దానాన్ని ఇవ్వలేదన్నారు. అందుబాటులో వున్న స్వల్ప వ్యవధిలో లోటుపాట్లను సరిచేయటం సాధ్యం కానందున పులివెందుల వైద్య కళాశాలకు సంబంధించిన వాస్తవ పరిస్థితిని వైద్య విద్య సంచాలకులు ఎన్ ఎంసికి తెలియచేశారని చెప్పారు. దేశంలో వైద్య విద్య డిమాండ్, అవసరం, సీట్ల లభ్యత ఆధారంగా కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేయటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులకు వివరించారు.

# వివిధ పోటీల్లో శ్రీసూర్య విద్యార్థుల ప్రతిభ

**విజేతలకు కరస్పాండెంట్ వెంకటరామరెడ్డి అభినందనలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలులోని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక అన్నవరప్పాడు రెండో లైన్లోని శ్రీ సూర్య విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పలు బహుమతులు గెలుపొందారని పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రామాల వెంకట రామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేసి వారిని అభినందిస్తూ భవిష్యత్తులో మరెన్నో పోటీలలో పాల్గొని బహుమతులు గెలుపొందాలని అభిలషించారు. వీరికి శిక్షణ ఇచ్చినా పాఠశాల సోషల్ ఉపాధ్యాయుడు సిద్ధి లింగయ్యని ప్రత్యేకంగా అభినందించారు. డ్రాయింగ్ పోటీలో ఏడవ తరగతి విద్యార్థి సాయి రవికిరణ్ ద్వితీయ బహుమతిని పొందాడు. వ్యాసరచన పోటీలో ధనుషా ద్వితీయ బహుమతిని దీక్షిత తృతీయ బహుమతిని, పాటల పాటల పోటీలో చంద్రశేఖర్ ప్రథమ బహుమతిని, నిమ్మీ ద్వితీయ





బహుమతిని, వక్తృత్వ పోటీలో సంతోష్ కృష్ణ తృతీయ బహు మతిని, నిమ్మీ ఏకాంతకసిరి కన్సోలేషన్ బహుమతిని క్విజ్ పోటీలో చంద్రశేఖర్, నిమ్మీ ఏకాంతిక సిరి ద్వితీయ బహు మతిని, డిబేట్ పోటీలో ఏకాంతక సిరి, గౌతమి, రుషి, అనూష, అంజలి, రేవతి లు ప్రథమ బహుమతిని పొందారు. స్టూడెంట్ టాలెంట్ షోలో అఖిల మాధురి, సుస్మిత, పద్మ శ్రీ, హనీ తస్మిన్, శరణ్య, ప్రశాంతి, ధరణి, లాస్య ప్రియ వెంకట్ ద్వితీయ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బిఎస్ఆర్ శాస్త్రి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పోటీలలో పాల్గొని మరెన్నో బహు మతులు సాధించాలని ఆకాంక్షించారు. సభలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బ్రూసెల్లా వ్యాధి నివారణ
# టీకాల పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆడ పశువులలో గర్భస్రావానికి మగ పశువులలో కీళ్ళ వాపుల వంధత్వనికి కారణమయ్యే బ్రూసెల్లా వ్యాధి నియంత్రణకు నవంబరు 20 తేది నుండి డిసెంబర్ 19 తేది వరకు బ్రూసెల్లా వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రకాశం జిల్లాలో నిర్వహించనున్నారు. దీనికి సంబందించిన పోస్టర్లును కలెక్టరు కార్యాలయములో గౌరవ కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె. బేబీ రాణి, సంయుక్త సంచాలకులు, సిబ్బందితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. కె. బేబీ రాణి, సంయుక్త సంచాలకులు మాట్లాడుతూ పశువుల నుంచి మనుషులకు సోకే గుణం ఉన్న ఈ వ్యాధికి జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా నాలుగు నుంచి ఎనిమిది నెలల వయ్యస్సు గల పెయ్య దూడలకు ఈ టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఒక్క సారి ఈ టీకా వేస్తే జీవితంలో మరెప్పుడు ఈ వ్యాధి రాదు అని పేర్కొన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని పశుసంవర్ధక శాఖ సిబ్బందితో సహకరించి సద్వినియోగపరచుకోవాలని కోరారు.

# టిడిపి ముసుగులో వైకాపా కోవర్టులు

అడ్డంకులు ఎన్ని సృష్టించినా టిడిపి అధిష్టానం నిర్ణయం శిరోధార్యంగా కార్యక్రమాలు నిర్వహించి యర్రగొండపాలెంలో టిడిపి జెండాను గ్రామగ్రామానా బలోపేతం చేసి క్యాడర్‌ను సమాయత్తం చేశారు. ఇదే క్రమంలో 2024 ఎన్నికల్లో యర్రగొండపాలెంలో అప్పటికే వైకాపాకు కంచుకోటగా ఉన్న ఈ ప్రాంతంపై తన పట్టును టిడిపి సాధించుకునే క్రమంలో కొందరు వెన్నుపోటుదారుల వలన అప్పటి వరకు వైకాపాకు భారీ మెజార్టీలు వచ్చే ఈ నియోజవకర్గంలో మెజార్టీని గణనీయంగా తగ్గించడంలో ఎరిక్షన్‌బాబు కృషి ఒకనాటిది కాదు. అయినప్పటికీ వెన్నుపోటుదారులు, వైకాపాతో చేతులు కలిపిన కొందరు టిడిపి వర్గీయుల వలన అక్కడ టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఎరిక్షన్‌బాబు అవకాశాన్ని కోల్పోవలసి వచ్చింది. తనకు కష్టం ఎదురైనా ఓటమిని చవిచూసినా తన క్యాడర్‌కు ఎక్కడ అన్యాయం జరగకూడదనే తలంపుతో ఎరిక్షన్ బాబు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజవకర్గంలో గతంలో జరిగిన అక్రమాలు, అవినీతిని వెలికితీసేందుకు దృష్టి సారించారు. ఈ క్రమంలో వైకాపాకు కోవర్టులుగా ఉన్న కొందరు టిడిపి వర్గీయులకు ఈ వ్యవహారం రుచించకపోవడంతో ఇన్‌ఛార్జిగా ఉన్న ఎరిక్షన్‌బాబుపై ఫిర్యాదులకు తెరలేపారు. ప్రతి ఒక్క సామాన్య కార్యకర్త, నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్న ఎరిక్షన్‌బాబుపై అధిష్టానం వద్దకు ఫిర్యాదుల రూపంలో రాయబారం చేస్తున్న వారిపై స్థానిక క్యాడర్ ఆగ్రహంతో ఉంది. టిడిపికి ఏ మాత్రం ఉపయోగం లేని వారు వాహనాలు వేసుకొని వెళ్లి పార్టీ అధిష్టానం వద్ద ఎలా ఫిర్యాదులు చేస్తారని వారికి టిడిపితో సంబంధం ఏమిటని నిజమైన టిడిపి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. యర్రగొండపాలెంలో టిడిపిని నిర్వీర్యం చేసేందుకు కొందరు కుట్రపూరితంగా ఆరోపణలు చేస్తున్నారని దీనిని అరికట్టని పక్షంలో పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన అసలైన పార్టీ వర్గీయులు ఎరిక్షన్‌బాబుకు అండగా నిలుస్తున్నారు. పార్టీ అధిష్టానం జాగ్రత్తతో వ్యవహరించకుంటూ వైకాపా వర్గీయులు టిడిపి ముసుగులో పార్టీని విచ్ఛిన్నం చేసే అవకాశాలు ఉన్నాయనేది స్థానికుల అభిప్రాయం.



# ఎస్పీని కలసిన పోలీసు శిక్షణ కళాశాల నూతన డిఎస్పీ మాధవరెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సాధారణ బదిలీలలో భాగంగా ఒంగోలు పోలీసు శిక్షణా కళాశాలకు డీఎస్పీ వై.మాధవరెడ్డి బదిలీ అయ్యారు. గురువారం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.

## అంగన్వాడీ కేంద్రాన్ని సీడీపీఓ తనిఖీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగోగుల పల్లె గ్రామంలోని ఎస్సీఅంగన్వాడీ కేంద్రాన్ని గురువారం సిడిపిఓ పి.సరోజిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి పిల్లల హాజరును పౌష్టికాహారం పంపిణీని పరిశీలించి లబ్ధిదారులను పౌష్టికాహారం అందిస్తున్న విధానం గురించి అడిగారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సమయపాలన పాటించి పౌష్టికాహారం సకాలంలో పంపిణీ చేయాలని పిల్లలకు ప్రీస్కూల్ విద్యను అలవర్చి భోదించాలని బాధ్యతగా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించి నిర్లక్ష్యం వహిస్తే తగినచర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి.సరోజిని, ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి.శామ్యూల్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



కొండేపి, మేజర్‌న్యూస్: ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా విధిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కొండపి సర్కిల్ సిఐ సోమశేఖర్ వాహనదారులకు సూచించారు. గురువారం కొండేపి పోలీస్ స్టేషన్ పరిధిలో కొండేపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్, ఎస్సై ప్రేమ్ కుమార్, సిబ్బంది ద్విచక్ర వాహనదారులుకు హెల్మెట్ మీద అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదా రులు ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మె ట్ ధరించాలని ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు హెల్మెట్ వాళ్ళ ప్రాణాలను రక్షిస్తుందని వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించేటట్లు వారి వద్ద ప్రతిజ్ఞ చేయించారు.

## బంగారు బాల్యం విజేతలకు అభినందన



కొండేపి, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో బంగారు బాల్యంపై నిర్వహించిన పోటీలలో కొండపి మండలానికి సంబంధించిన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి విజేతలుగా నిలిచారని యంఈవోలు కె.సురేఖ, రామారావులు తెలిపారు. గురువారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం నందు జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. డ్రాయింగ్ జిల్లా స్థాయిలో ద్వితీయస్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొండపి 10వ తరగతి విద్యార్థి జె.సిరివల్లి, అదే విదంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల, కొండపి నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి.నిశష చిత్రలేఖనం నందు ద్వితీయ స్థానం జిల్లా స్థాయిలో నిలించిందన్నారు. కలెక్టర్ సర్టిపికేట్, మెడల్‌తోపాటు రూ.1500 పారితోషకంతో సన్మానించడం జరిగింది. తహశీల్దారు పి.మురళి, యంపిడివో రామాంజనేయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమక్షంలో ఇరువురికి మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మారెళ్ళలో బెల్టుషాపుపై ఎస్సై దాడి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మం డలంలోని మారేళ్ల గ్రామంలో బెల్ట్ షాప్‌పై ముండ్లమూరు ఎస్సై వై.నాగరాజు గురు వారం దాడి చేశారు. ఆ గ్రామానికి చెందిన గోపతోటి లాజర్ వద్ద 8 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతనిని కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

# పశువుల పోరంబోకు బీడును కాపాడండి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కారుమానుపల్లి ప్రజలు తరతరాల నుండి ప్రభుత్వంనోరు లేని మూగ జీవాల సంరక్షణ కొరకు కేటాయించిన పశువుల పోరంబోకు బీడు భూమిని కాపాడుకునేందుకు పశువుల యజమానులు, రైతులు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సంఘటన గురువారం జరిగింది. మండ లంలోని మీర్జాపేట పంచాయితీలో గల కారుమాను పల్లె ఇలాకాలో గల సర్వే నెంబర్ 72 లోని 121 ఎకరాల గ్రామనిమిత్తం పశువుల పోరంబోకుగా కొనసాగుతున్న ఈ భూమిపై గ్రామంలోని కొంతమంది భూ బకాసురులు కుట్ర లు ఫన్నీ ఒక పథకం ప్రకారం దాన్ని కాజేసేందుకు వ్యూహం పన్నారు. వారికుట్రలనుపసిగట్టినగ్రామస్తులువెంటనేస ంబంధిత మండల రెవెన్యూ తహసిల్దారుని సంప్ర దించడం జరిగింది. అప్పటి అధికారులు గ్రామంలో సమగ్ర మైన విచారణజరిపి ఆభూమి పశువులపోరంబోకుగా,ప్రభుత్వాని దేనని,ఈభూమి అందరికిసంబంధచినదని నిర్ధారించడం జరిగినది. ఈ విషయం అందరికీ తెలిసి నాలుగు సంవత్స రాలు గడవక ముందే మరలా కొందరు కుట్రలు పన్నిత ప్పుడు డాక్యుమెంట్లు ఉన్నట్లుగా సృష్టించి అమ్మకాలకు పూనుకున్నట్లు, పైరవీలుజరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీంతోగ్రామంలోనిప్రజలు అప్రమ త్తమైమూగజీ వాలను కాపాడుకునేందు కుఎలాంటిఆసరాలేదనిఆవేదన తోగురు వారంపశువులకాపరులందరూ తహసిల్దార్ వినతి పత్రం అందజేసిన వారిలో దొండపాడు వెంగళరెడ్డి , డి వెంకటేశ్వర్ రెడ్డి, గాయం శ్రీనివాస రెడ్డి, వి మూర్తియ్య, వెంకట రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఎంపిడివో ఆకస్మిక తనిఖీ



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లగుంట్ల గ్రామ సచివాలయాన్ని గురువారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయంలోని సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అనంతరం ఎన్‌పిసిఐ ఇనాక్టివ్ బెన్ఫిషరీస్, హౌస్ హోల్డ్ జియో ట్యాగ్గింగ్ అలాగే ప్రభుత్వం ఆయా పథకాల కోసం గ్రామస్థాయిలో ఏర్పాటుచేసి నిర్వహించాల్సిన ప్రతి సర్వేను, ఎప్పటికప్పుడు పైఅధికారులు సూచనలు మేరకు పూర్తిచేసుకుని మండలాన్ని ముందంజలో ఉంచాలని తెలియజేశారు. అలాగే గ్రామ సచివాలయానికి సమస్యల కోసం వచ్చిన అర్జీదారులకు అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది సమయాన్ని పాటించి బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమూల్యమైన సేవలు అందించిన వ్యక్తి నాగేశ్వరావు



కొండేపి, మేజర్‌న్యూస్: కొండపి యంఆర్సి సబార్డినేట్‌గా పనిచేస్తున్న కె.నాగేశ్వరావు 20 సంవత్సరాలుగా అమూల్యమైన సేవలు అందించారని మండల విద్యాశాఖ అధికారులు కె.సురేఖ, రామారావులు తెలియజేశారు. గురువారం కొండపి మండల విద్యాశాఖ కార్యాలయం నందు యంఆర్సి సబార్డి నేట్ రిటైర్డు అయిన నాగేశ్వరరావుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా యంపిడివో రామాంజనేయులు, తహశీల్దారు పి.మురళి హాజరై మాట్లాడుతూ నాగేశ్వరరావు మృదు స్వభావి స్నేహశీలి మంచి మనస్సుతో అందరు అధికారుల మన్ననలు పొందారని అన్నారు. నాగేశ్వరరావు శేషజీవితం సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కొండపి మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా శాలువాలతో, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై వై.నాగరాజు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వై. నాగరాజు విద్యార్థులకు సూచించారు. స్థానిక మోడల్ స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కొంతమంది నేరగాళ్లు మీకు లాటరీ వచ్చిందని కొంత నగదు పంపిస్తే మీ అకౌంట్‌కు డబ్బులు పంపిస్తామని ఫోన్ చేస్తారని అటువంటి వి నమ్మవద్దని, కొంతమంది మేము బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నామని మీ అకౌంట్ నెంబర్, మీ ఆధార్ నంబర్ చెప్పండి అని ఫోన్ చేస్తారని తెలియని వ్యక్తులకు వివరాలు చెప్పవద్దన్నారు. మరికొన్ని సైబర్ నరాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు, ఈ విషయాలను మీ ఇంట్లో తల్లిదండ్రులకు వివరించాలని ఎస్సై విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులు పరిష్కరించాలి



చీరాల, మేజర్‌న్యూస్: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చీరాల మున్సిపల్ కమిషనర్‌ని కలిసి గురువారం సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సంధ్బంగా వారు మాట్లాతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న సమస్యలు పరిష్కరించాలని, గత సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తదితర సమస్యలను అర్జీ ద్వారా తెలియపరచడం జరిగిందన్నారు. సమస్యలు పట్ల కమిషనర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ వారితో మాట్లాడి మన సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఇంజినీరింగ్ కార్మికుల ప్రెసిడెంట్ రుద్రబోయిన బాజీబాబు, సెక్రటరీ చిమటా వీరాస్వామి, ట్రెజరరీ నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ సురేష్, అవుట్ సోర్సింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి




కొండేపి, మేజర్‌న్యూస్: విద్యార్థులు ప్రమాదాల పట్ల, ట్రాఫిక్ అవగాహన కలిగిఉండాలని కొండపి సర్కిల్ సిఐ జి.సోమశేఖర్ విద్యార్థులకు సూచించారు. గురువారం కొండపి-కట్టావారి పాలెం గ్రామాల మధ్య ఉన్న హ్యాపీ కిడ్స్ స్కూల్ విద్యార్థులకు సోషల్ మీడియా ట్రాఫిక్ మీద అవగాహన కార్యక్రమ ం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువు కొనే వయస్సు లో సెల్ఫోన్లకు బానిస లు గా మారిపోతున్నారని, సోషల్ మీడి యా లో వచ్చే తప్పుడు సమాచా రాలు తెలుసు కొని భవిష్యత్తు పాడుచేసుకో వద్దని అన్నారు. అదే విధంగా చిన్న వయస్సులో ద్విచక్రవాహనాలు తీసుకొని నడుపుతూ ఉంటారు. వయస్సుకు మిం చి ద్విచక్ర వాహనాలు నడపవద్దని సూచి ంచారు. కార్యక్రమంలో కొండపి ఎస్ఐ ప్రేమకుమార్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శుభ్రతపై విద్యార్థులకు అవగాహన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉన్నత విద్యను అభ్యసించగలమని ప్రధానో పాధ్యాయులు ఇన కోల్లు పోలీసు రావు అన్నారు. కర్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చేతుల శుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డేటాల్ బనేగా స్వచ్ఛత ఇండియా వాలేంటర్ భగవాన్ దాస్ చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ చదువుతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు ఏం. ఇందుమతి,విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండ లంలోని చక్రాయపాలెం సింగరకొండ పాలెం సచివాలయాలను ఆయన గురు వారం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజరును పరిశీలించారు. సింగరకొండ పాలెం లోని ఎస్టీ కుటుం బాల సర్వే రి వెరిఫికేషన్ పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా వచ్చిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు. నూతన పించన్ల కొరకు, గృహ నిర్మాణా ల కొరకు దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

# వైసీపీపై తెలుగు తమ్ముళ్లు కన్నెర్ర

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా జగన్ అండ్ కో సోషల్ మీడియా వేదికగా చేసిన అరాచకాలపై కూటమి ప్రభుత్వం విచారణ చేపట్టి, చర్యలు చేపట్టడంతో ఉలిక్కి పడుతున్నారని దర్శి నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి ఒక ప్రకటలో అన్నారు. ఆ పార్టీ మహిళా నాయకురాలే నన్ను వదలండి మహాప్రభో అంటూ వేడుకున్నది మనం చూసాం. సజ్జల అండ్ సన్, ఆర్జీవి, పోసాని వంటి వారు రెచ్చిపోయి సోషల్ మీడియాలో నారా భువనమ్మ ను ఇష్టం వచ్చినట్లు దూషించారు. పవన్ కళ్యాణ్‌ని సైతం శాపనార్థాలు పెట్టి, వారి కుటుంబ సభ్యులపై ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడారు. రవీందర్ రెడ్డి వంటి వారు ఆనాడు చేసిన తప్పులకు నేడు చర్యలు మొదలవడంతో వారు పరారుకు సిద్ధమయ్యారు. ఇలా రాష్ట్రంలో జగన్ అండ్ కో సైకోలు సోషల్ మీడియాలో చేసిన దారుణాలను కూటమి ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తూ విచారణ ప్రారంభించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి సైకోలు పరుగులు తీస్తున్నారు. అందులో భాగంగానే దర్శిలో కూడా వారు చేసిన సోషల్ మీడియా అరాచకాలపై పోలీసు శాఖ విచారణ మొదలుపెట్టడంతో ఉలిక్కిపడ్డ స్థానిక నేతలు దొంగలే దొంగ దొంగ అన్న



చందంగా పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మీరు ఎన్ని కుయుక్తులు పన్ని ప్రజలను తప్పుదోవ పట్టించినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని, సోషల్ మీడియాలో రెచ్చిపోయిన వైసిపి మూకలను వదిలే ప్రసక్తే లేదని దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు, కురిచేడు మండల టిడిపి అధ్యక్షులు పిడతల నేమిలయ్య, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, తాళ్లూరు మండల టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఎస్సీకాలనీ చర్చి నుంచి బీసీకాలనీ వరకు రోడ్డు

మద్దిపూడి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన మద్దిపూడి ఎస్సీ కాలనీ చర్చి దగ్గర నుండి బీసీ కాలనీ వైపు వెళ్లే రహదారిని ఫార్మేషన్ రోడ్డు వేయిస్తానని సర్పంచ్ కదిరి భాస్కర్ హామీ ఇచ్చారు. సర్పంచ్ భాస్కర్ ఎస్సీ కాలనీ గ్రామ పెద్దలు విన్నపం మేరకు గురువారం చర్చి దగ్గర గ్రామపంచాయతీ అధికారులు ఆధ్వర్యంలో జరిగిన పనులను సర్పంచ్ స్వయంగా పరిశీలించారు. క్రిస్మస్ పండుగ రానున్న తరుణంలో నూతనంగా ఫార్మేషన్ రోడ్డు నిర్మించాలని గ్రామ పెద్దలు కోరగా అందుకు సర్పంచ్ స్పందించి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సంప్రదించి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుతో చర్చించి ప్రతిపాదన తయారు చేయించి ఫార్మేషన్ రోడ్డు వేసేందుకు సహకరిస్తానని గ్రామ పెద్దలకు సర్పంచ్ భాస్కర్ హామీ ఇవ్వడంతో గ్రామ పెద్దలు, సంఘస్తులు కృతజ్ఞతలు



తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, జిల్లా మాదిగ జర్నలిస్టు ఫోరమ్ అధ్యక్షులు, శాంతి ఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు మాదిగ, టిడిపి ఎస్సీ విభాగం నాయకులు కొండ్రు జాన్, గురిజాల కాటయ్య, ముంగరి చిన్నయ్య, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగునికి బర్త్ సర్టిఫికెట్ అందజేత

పొదిలి, మేజర్‌న్యూస్ : మండలం కంబాలపాడు వాసి యుద్ధం వెంకటేశ్వర్లు 60 శాతం దివ్యాంగుడు. ఇతను 2019 న ఒంగోలు ఏబిఎం ప్రైమరీ స్కూలులో చదువుకుంటున్నాడు. ఇతను ఒంగోలు సంతపేటలో బాలుర వసతి గృహంలో ఉండి చదువుకుంటున్నాడు. ఇటీవల వసతి గృహం నిర్వాహకులు ఇతనిని బర్త్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని చెప్పగా ఒంగోలులో సంబంధిత ఆఫీసుకు వెళ్లి అడుగగా నోటరీ కావాలని, ఇతర అభ్యంతరం పెట్టి మూడు నెలల నుండి తిప్పుకుంటూ ఉన్నారు. ఏం చేయాలో అర్థం కాక ఉన్న పరిస్థితుల్లో ఒక నెల క్రితం అదే బాలుర వసతి గృహానికి చాపలు, వాటర్ బాటిళ్లు అందజానికి అప్పటి ఫౌండేషన్ వారు వెళ్ళగా వాళ్ళ ఫోన్ నెంబర్ తీసుకొని బాలుడి తల్లిదండ్రులు ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు అంజనేయులుని కలువగా తను పొదిలిలోనే ఒక వారంలో బర్త్ సర్టిఫికెట్ తెప్పించి ఈరోజు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.



యుద్ధం వెంకటేశ్వర్లు దివ్యాంగుడి చదువుకు సహాయపడిన ఆంజనేయులు గారిని బాలుడి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## యువతీ యువకులకు హక్కులు, అర్హతలపై శిక్షణ



చీరాల, మేజర్‌న్యూస్: ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ బెంగళూరు వారి సహకారంతో సంస్థ కార్డ్స్ ఎన్జీఓ జెఎంజె సోషల్ సర్వీస్ సంస్థ, కామధేను సంస్థ వారి ఆధ్వర్యంలో పచ్చతోరణం, ప్రజల హక్కులు, వాటి లక్ష్యంలు మీద శిక్షణా కార్యక్రమం ఈ మూడు రోజుల్లో జరుగుతుంది. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఇమ్మనుయేలు మాట్లాడుతూ ఆర్టీఐ యాక్ట్ 2005 గురించి తెలియ పరుస్తూ యువతీ యువకులు ఎలా సమాచారాన్ని కోరవచ్చు అని వివరించి వారితో ప్రాక్టికల్‌గా అర్జీలు రాయించి వారికి కొత్త జ్ఞానాన్ని అందించామన్నారు. అందరూ తప్పని సరిగ్గా ఆర్టీఐ యాక్ట్ ని సమాచారం కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్డ్స్ ఎన్జీఓ డైరెక్టర్ కోటేశ్వర రావు, జెఎంజె సోషల్ సర్వీస్ సంస్థ డైరెక్టర్ సుజాత, కామధేను సంస్థ డైరెక్టర్ ఉమా యువతీ యువకులు ఈ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ద్వారా మంచి నాయకత్వాలు పెంపొందించుకోవాలని సూచించారు.

## మురుగునీటి శుద్ధి కేంద్రం ప్లాంట్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషణ



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛంద్ర కార్పొరేషన్ నిధులతో విజిలిపేట దండుబాటలో సుమారు 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని స్థానిక ప్రజలు మంగళవారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేసి కమీషనర్‌ని, అనంతరం చీరాల వచ్చిన జిల్లా కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఈప్లాంట్ వల్ల ప్రజలకు వున్న ఇబ్బందులను తెలియజేశారు. దీంతో అధికారులు స్పందించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. గురువారం పట్టణ సమీపంలో ప్రభుత్వ భూములను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు వున్నారు.

## చెట్లతోనే పర్యావరణం పదిలం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పచ్చని చెట్లను నరక వద్దని, చెట్లను పెంచి పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వ్యవసాయాధికారి ఎండి ఫరూక్ అన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రం వద్ద అటవి యేతర ప్రాంతాలలో చెట్ల పెంపకం గురించి సమావేశం గురువారం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫరూక్ మాట్లాడుతూ అడవి వలన కలిగే ప్రయోజనాల గురించి, చెట్ల పెంపకం వలన కలిగే పర్యావరణ సమతుల్యత, బొగ్గు పులుసు వాయువు, కిరణ జన్య సంయోగక్రియ ద్వారా వచ్చే గాలి ద్వారా కాలుష్యాన్ని నియంత్రిస్తాయని తెలియ జేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల అటవీ చెట్ల గురించి, వాటి సాగు గురించి చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోర్డినేటర్ అను సాగర్, మాస్టర్ ట్రైనర్ ఆనంద్ కుమార్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు నిర్మాణం పరిశీలన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీసీ రోడ్లు నిర్మాణం చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీలోని ఉపాధిహామీ పథకం నిధులు 30 లక్షలతో నిర్మిస్తున్న 6 సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాస రావుపరిశీలించారు.సిమెంటు రోడ్ల నిర్మాణ నాణ్యతను ,వెడల్పును కొల తలు వేసి వివరాలను పంచాయతీ రాజ్ అధికారులకు తెలిపారు.

## పౌష్టికాహారంతో రక్తహీనత దూరం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టికా హారంతో రక్తహీనత దూరం అవుతుం దన్నారు. కర్లపాలెం పంచాయతీ పాపిరెడ్డిపాలెం,బంగారురెడ్డిపాలెం అంగన్వాడీ సెంటర్ లను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు సందర్శించి పరిశీలిం చారు. బాలింతలు, గర్భిణీ లకు క్రమం తప్ప కుండా పౌష్టికాహారం, బాలామృతం ఇవ్వాలన్నారు.సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని కోరారు.

## విద్యార్థులకు పోటీ పరీక్షలు

అద్దంకి, మేజర్ న్యూస్: ఈనెల 26వ తేదీన జరగనున్న రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మండల స్థాయి పోటీ పరీక్షలను గురువారం నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, డిబేట్ తోపాటు దేశభక్తి గేయాలు సంబంధించి పోటీలు నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన డి సాయి శ్రీ, వక్తృత్వం పోటీలలో చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఏ అమృత, క్విజ్ పోటీలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఎం సాయి సమీరా, డిబేట్ పోటీలలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సాయి సమీరా, పి లక్ష్మీదేవి గెలుపొం దినట్లు ఎంఈఓ గంగాధర్ తెలిపారు.

## దావగూడూరు గ్రామ రహదారిలో మురుగు నీరు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ప్రభుత్వాలు మారిన వారి తలరాతలు మారవు నిదర్శనం జరుగుమల్లి మండలం దావగూడూరు గ్రామంలో మలుపు తిరిగే చోట మురుగునీరు నిలువ ఎటు పోయే మార్గం లేక నిలిచిపోయాయి మురుగునీరు కాస్త ఆకుపచ్చనిలుగా మారాయి నిత్యం దోమలు ఉత్పత్తికి ఈ మురుగు కాలువ కేంద్రంగా మారాయి అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు గ్రామపంచాయతీ కార్యదర్శి మనకెందుకులే అనే చదరంగంలో ఉంది అయితే పంచాయతీకి రావడం పోవడం తప్ప ఆ ములుగు కాలువ పోయే మార్గం కోసం అసలు పట్టించుకోకపోవడం పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం అని చెప్పొచ్చు. ప్రభుత్వాలు మారిన అధికారులలో ఇంకా మార్పు



రాకపోవడం ఏమిటో అని దావగూడూరు గ్రామ ప్రజలు ఎదురు చూస్తున్నారు. మా గ్రామం ఒక వెళ్లాలంటే ముక్కు మూసుకుని పోయే పరిస్థితి ఏర్పడింది పంచాయతీ కార్యదర్శి పట్టం చుకోవడంలేదన్నారు. గ్రామం మురుగు తీసే నాథులు లేడా ఈ విషయంపై ఎంపీడీవోను ఎంవి రమణమూర్తిని వివరణ కోరగా తన దృష్టికి ఇంతవరకు రాలేదని కనబడలేదని తేలిక మాటలు చెప్పారు.

## స్వర్ణోత్సవ వేడుకలు జయప్రదం చేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఈ నెల 24, 25వ తేదీలలో ఒంగోలులో జరిగే యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ వేడుకలను ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల యుటిఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం యుటిఎఫ్ మండల ఉపకమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ పాఠశాల సమయపాలన గురించి విద్యాశాఖ పునరాలోచించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు విడుదలచేసి ఆదుకోవాలని అపార్ ఐడికి నిర్దిష్ట సమయం తొలగించి ఒత్తిడి లేకుండా పనిభారం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు యన్.వెంకటరామయ్య, షేక్ పాదుషా, యన్.తిరుపతయ్య, వి.సాంబశివరావు, శ్రీనివాసులు, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.